# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 254 | మంగళవారం 09 -09 -2025 | పేజీలు : 12 | వెల-3


## సీఎం చంద్రబాబు సమక్షంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థతో జీవీఎంసీ కీలక ఒప్పందం

- విశాఖ అభివృద్ధికి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ రుణం
- స్మార్ట్ వైజాగ్‌కు మరో ముందడుగు
- రూ.498 కోట్ల భారీ రుణం

-మిగతా2లో



విశాఖపట్నం అభివ ృద్ధి ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక

## ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి: మంత్రి నాదెండ్ల

- ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం
- ఎరువులపై ఏలూరులో మంత్రి నాదెండ్ల సమీక్ష
- కొరత లేదు... వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ

-మిగతా2లో



రాష్ట్రంలో ఎరువులను అక్రమంగా నిల్వ చేస్తూ, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కృత్రిమ కొరత స ృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర?యించింది. అలాంటి అక్రమార్కులపై



## మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ చేసిందేమిటి?: మంత్రి కొల్లు రవీంద్ర

వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన మంత్రి కొల్లు రవీంద్ర

జగన్ హయాంలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని ఆరోపణ

పీపీపీ పద్ధతిలో కాలేజీల అభివృద్ధిలో తప్పేమీ లేదని స్పష్టీకరణ

మెడికల్ కాలేజీల అంశంపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు సవాల్

కూటమి ప్రభుత్వం వచ్చాకే కాలేజీ పనులు పూర్తయ్యాయని వెల్లడి

2లో



ఐదేళ్ల వైసీపీ పాలనలో మచిలీపట్నం మెడికల్ కాలేజీ అభివృద్ధికి ముఖ్యమంత్రిగా జగన్ చేసిందేమిటి?" అని రాష్ట్ర ఆదాయం, పన్నుల శాఖ మంత్రి

## ఒక మూగ బాలికను రక్షించలేకపోయింది ఈ ప్రభుత్వం!: రోజా

విశాఖ సీతమ్మధారలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం

మతిస్థిమితం లేని మూగ బాలికపై ఇద్దరు బాలుర అఘాయిత్యం

తల్లిదండ్రుల ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఘటనపై తీవ్రంగా స్పందించిన వైసీపీ నేత రోజా

ఇది రాక్షస ప్రభుత్వమా అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

2లో



## బతుకు బరువు.. ఉపాధి కరువు.. నేతన్నకు ఆర్థిక కష్టాలు

2లో

చేనేత.. లేదు చేయూత

పనిలేదు.. ఆరేళ్లుగా రాయితీ లేదు..!

జిల్లాలోని 33 సంఘాల్లో కష్టాలు

చేనేత వస్త్రాలను కొనని ఆప్కో

అప్పుల ఊబిలో సహకార సంఘాలు

రోడ్డున పడుతున్న కార్మికులు

వైసీపీ పాలన నుంచీ ఇదే పరిస్థితి

జీఎస్టీ పూర్తిగా తగ్గించాలని డిమాండ్

## యూరియా మాయ

కష్టాలకు అసలు కారణాలు ఏమిటి?

ఇతర ఎరువులతో పోల్చితే చాలా చౌక

ఒక్కో బస్తాపై దాదాపు 2వేల సబ్సిడీ

2లో

రూ.266కే బస్తా యూరియా విక్రయం

ఇతర ఎరువులు రూ.1350కి పైగానే

యూరియా వినియోగానికి రైతుల మొగ్గు

సూచించిన దానికంటే రెట్టింపు వాడకం

అక్రమార్కుల పాపమూ కారణమే

సిండికేట్‌గా సొంతం చేసుకుంటున్న కొందరు

వ్యవసాయేతర అవసరాలకూ మళ్లింపు

ఇటీవలి కాలంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చితే... ఆంధ్రప్రదేశ్‌లో యూరియా కష్టాలు తక్కువే అయినప్పటికీ... ఇబ్బందులు పడుతుండటం మాత్రం నిజం! ప్రస్తుత సీజన్‌కు సరిపడా యూరియా ఉందని వ్యవసాయశాఖ చెబుతోంది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం కొరత కనిపిస్తోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, క ృష్ణా?, బాపట్ల, కడప జిల్లాల్లో ఇప్పటికీ యూరియా కోసం పంపిణీ కేంద్రాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. డిమాండ్ మేరకు సరఫరా ఉంటే.. రైతులకు ఎందుకు అందడం లేదన్నది ప్రశ్న. దీనికి అనేక కారణాలున్నాయని అధికారులు, వ్యవసాయరంగ నిపుణులు పేర్కొంటున్నారు. కొంతమేరకు యూరియా పక్కదారి పట్టడం, సరఫరాలోనూ లోటుపాట్లు ఉండటంతోపాటు... అవసరానికి మించిన వినియోగంతో డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు. ఇతర రసాయన, మిశ్రమ ఎరువులతో పోల్చితే యూరియా ధర చాలా



## రేపు ఉపరాష్ట్రపతి ఎన్నిక: ఢిల్లీలో టీడీపీ ఎంపీలకు లోకేశ్ దిశానిర్దేశం



ఢిల్లీలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం

అధ్యక్షత వహించిన మంత్రి నారా లోకేశ్

ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎంపీలతో కీలక చర్చ

2లో

ఓటింగ్ ప్రక్రియపై ఎంపీలకు లోకేశ్ సూచనలు

ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్ విపక్షాల తరపున సుదర్శన్ రెడ్డి పోటీ

సంఖ్యాబలంతో ఎన్డీయే అభ్యర్థి గెలుపు ఖాయమన్న అంచనాలు

## ఎత్తిపోతల పథకాలతో కొత్త ఆయకట్టు



అభివృద్ధి పనులపై సమీక్ష

నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

1,39,037 ఎకరాలకు సమృద్ధిగా నీరు

యుద్ధ ప్రాతిపదికన పనుల పూర్తికి ఆదేశాలు

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

2లో

## రాజకీయాల్లోకి రాజారెడ్డి



అవసరమైనప్పుడు తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి ఆంధ్ర రాజకీయాల్లోకి వస్తారని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రకటించారు. సోమవారం కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి రైతుల కష్టాలు తెలుసుకొని, వారిని పరామర్శించేందుకు కుమారుడితో కలసి వచ్చారు. రాజారెడ్డి కూడా మెడలో కండువా వేసుకుని పర్యటన ముగిసే వరకూ తల్లి షర్మిల వెంటే ఉన్నారు. అవసరమైనప్పుడు ఆంధ్ర రాజకీయాల్లో వస్తారని షర్మిల అన్నప్పుడు ఆయన మొహంలో చిరునవ్వు కనిపించింది. రైతుల సమక్షంలోనే కుమారుడి రాజకీయ పరిచయం చేయాలనే వ్యూహంలో

అవసరమైనప్పుడు నా కుమారుడు ఏపీలో రంగప్రవేశం చేస్తాడు: షర్మిల

కర్నూలులో ఉల్లి రైతులకు పరామర్శ

తల్లి వెంట వచ్చిన తనయుడు

అంతకుముందు విజయమ్మ ఆశీర్వాదం

2లో

పల్లె వెలుగు

మంగళవారం 09-09 -2025

# సీఎం చంద్రబాబు సమక్షంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థతో జీవీఎంసీ కీలక ఒప్పందం

ముందడుగు పడింది. నగర మౌలిక వసతుల కల్పన కోసం విశాఖ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) తన సొంత ఆర్థిక పటిష్టతతో ఏకంగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (%×ఖీఙ%) నుంచి భారీ రుణం సాధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సోమవారం నాడు జీవీఎంసీ, ఐఎఫ్‌సీ ప్రతినిధులు ఈ కీలక రుణ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా నగర పాలక సంస్థలు ఆర్థికంగా స్వయంప్రతిపత్తి సాధించే దిశగా జీవీఎంసీ దేశానికే ఒక కొత్త మార్గాన్ని చూపింది.

**ప్రాజెక్టు వివరాలు, ప్రయోజనాలు** విశాఖలోని మధురవాడ జోన్-2లో అత్యాధునిక మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఈ రుణం ఉపయోగించనున్నారు. మొత్తం రూ.553 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ఐఎఫ్‌సీ రూ.498 కోట్లను రుణంగా అందిస్తోంది. మిగిలిన మొత్తంలో రూ.45.64 కోట్లను అమృత్ 2.0 పథకం కింద, మరో రూ.9.36 కోట్లను జీవీఎంసీ తన సొంత నిధుల నుంచి భరించనుంది. విశేషమేమిటంటే, ఈ రుణాన్ని జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల నుంచే 15 ఏళ్లలో తిరిగి చెల్లించనుంది. దీనికి 8.15 శాతం ఫ్లోటింగ్ వడ్డీ రేటు వర్తిస్తుంది. రాబోయే 30 ఏళ్ల జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా 100 శాతం భూగర్భ డ్రైనేజీ నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. శుద్ధి చేసిన నీటిని పునర్వినియోగం, రీసైక్లింగ్ చేస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతంలో అంటువ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కాకుండా ఉంటాయి. పర్యావరణ పరిరక్షణకు, వరద నీటి నిర్వహణకు ఇది ఎంతగానో దోహదపడుతుంది.

**రైతుల సమస్యలపై సీఎం దృష్టి** ఈ కీలక ఒప్పందం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్రంలోని రైతాంగ సమస్యలు, ఇతర పాలనాపరమైన అంశాలపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను కఠినంగా ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని, మరో 10 రోజుల్లో అదనంగా 23,592 మెట్రిక్ టన్నులు రానుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా, ఉల్లి రైతులు నష్టపోకుండా క్వింటాలుకు కనీస ధర రూ.1200 తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తురకపాలెం గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో పురుగుమందు డబ్బాతో ఆత్మహత్య నాటకమాడిన వారిపై విచారణ జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి: మంత్రి నాదెండ్ల

సాధారణ 6ఏ కేసులు కాకుండా, నేరుగా పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో యూరియా కొరత ఉందంటూ వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా కథనాలు, రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం కారణంగా రైతులు ఆందోళనకు గురై అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేస్తున్నారని, దీనివల్లే అక్కడక్కడా తాత్కాలిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సీజన్‌లో జిల్లాకు 33,762 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటికే 32,757 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని, మరో రెండు రోజుల్లో అదనంగా 2,200 టన్నులు అందుబాటులోకి వస్తాయని గణాంకాలతో సహా తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అధికంగానే ఎరువులను అందించామని గుర్తుచేశారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తూ, యూరియా కొరతపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమంపై వైఎస్ఆర్‌సీపీకి చిత్తశుద్ధి ఉంటే, వారి హయాంలో కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.1674 కోట్ల బకాయిలను ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆ బకాయిలన్నీ చెల్లించి రైతులను ఆదుకుందని తెలిపారు. ఎరువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 29 చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పటిష్టం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే 12 కేసులు నమోదు చేశామని, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలను బలోపేతం చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, జిల్లావ్యాప్తంగా 530 పంపిణీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఎరువులు అందిస్తున్నామని భరోసా ఇచ్చారు. మండల స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల ఫోన్ నంబర్లను రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, కొందరు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. కాగా, ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# రేపు ఉపరాష్ట్రపతి ఎన్నిక: ఢిల్లీలో టీడీపీ ఎంపీలకు లోకేశ్ దిశానిర్దేశం

మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తమ ఎంపీలతో ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించింది. ఈ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అధ్యక్షత వహించి, ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. రేపు జరగబోయే పోలింగ్‌లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలపై మంత్రి లోకేశ్ ఎంపీలకు స్పష్టమైన సూచనలు అందించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలని, ఓటింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వివరించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే తరపున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష?న్ పోటీలో ఉండగా, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో నిలిచారు. టీడీపీ ఎన్డీయేలో భాగస్వామి కావడంతో, తమ కూటమి అభ్యర్థికే పూర్తి మద్దతు తెలుపుతోంది. ప్రస్తుతం పార్లమెంటు ఉభయ సభల్లో ఉన్న సంఖ్యా బలాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష?న్ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నీ తమ ఎంపీలు విధిగా ఓటింగ్‌లో పాల్గొనేలా చూస్తున్నాయి.

# ఎత్తిపోతల పథకాలతో కొత్త ఆయకట్టు

సూర్యాపేట జిల్లాలో నూతన ఎత్తిపోతల పథకాలతో కొత్తగా 1,39,037ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పురోగతిపై సోమవారం సాయంత్రం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. హుజూర్‌నగర్ ప్రాంతంలోని చివరి ఆయకట్టును సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన ఎత్తిపోతలపథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ బాధ్యతలు చేపట్టిన ఏజెన్సీలు పనుల పూర్తికి లక్ష్యాలను పెట్టుకుని వేగంగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ విషయంలో కలెక్టర్‌ను భాగస్వామ్యం చేసి సత్వరమే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నీటిలభ్యత అనుగుణంగా పథకాలను నిర్మించ తలపెట్టామని, అయితే పనుల్లో వేగాన్ని పెంచి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలు పూర్తయితే హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 82,341 ఎకరాల కొత్త ఆయకట్టు, కోదాడ నియోజకవర్గం పరిధిలో 56,696 ఎకరాల కొత్త ఆయకట్టుకు కలిపి 1,39,037 ఎకరాలకు సమృద్ధిఇగా నీరు అందుతుందన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని రైతాంగం సాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రారంభించిన ప్రాజెక్టుల నిర్మాణం జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతాంగానికి అండగా నిలబడాలని అధికారులకు, ఏజెన్సీ నిర్వాహకులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. సమావేశంలో ఈఎనసీ అంజద్‌హుస్సేన, ఈఎనసీ అడ్మినిస్ట్రేషన సూర్యాపేట జిల్లా సీఈ రమేషబాబు, ఎస్‌ఈలు నాగభూషణ్‌రావు, శివధర్మతేజ, ఈఈలు సత్యనారాయణలతో పాటు హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన నీటిపారుదల శాఖాధికారులు, ఆయా నియోజకవర్గాలకు చెందిన నాయకులు, ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి రాజారెడ్డి

భాగంగానే కర్నూలు మార్కెట్‌ను వేదికగా చేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి కర్నూలు బయల్దేరే ముందు రాజారెడ్డి తమ ఇంట్లో నుంచి బయటకు రాగానే అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇప్పటి వరకు కుటుంబ కార్యక్రమాల్లో మినహా రాజకీయ కార్యక్రమాల్లో ఆయన కనిపించలేదు. తొలిసారిగా కర్నూలు మార్కెట్ యార్డులో తల్లి షర్మిలతో కలసి రైతులను పరామర్శించడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపించింది.

**అమెరికా వెళ్లి తిరిగొచ్చాక!** వైఎస్ షర్మిల, అనిల్‌కుమార్ కుమారుడు వైఎస్ రాజారెడ్డి 1996లో జన్మించారు. హైదరాబాద్‌లోని ఓక్‌రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుకున్నారు. అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసి, ప్రస్తుతం అక్కడే సొంతంగా వ్యాపారాలు చూసుకుంటున్నారు. రాజారెడ్డి రెండు వారాల్లో అమెరికాకు వెళ్తారు. అక్కడ వ్యాపార వ్యవహారాలు చక్కదిద్దుకుని రాష్ట్రానికి తిరిగొస్తారు. అనంతరం రాజారెడ్డితో కలసి వైఎస్ షర్మిల ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశం అవుతారని సమాచారం.

**ఉల్లి రైతులను ఆదుకోవాలి: షర్మిల** ఉల్లి రైతుల కష్టాలు చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని, ధరలు పతనమై పెట్టుబడిలో సగం కూడా రావడం లేదని షర్మిల అన్నారు. క్వింటాకు రూ.2,500 గిట్టుబాటు ధర చెల్లించి ఉల్లి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట దిగుబడులతో కర్నూలు మార్కెట్‌కు వచ్చిన ఉల్లి రైతులతో ఆమె మాట్లాడారు. ధరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, అరకొర దిగుబడి మార్కెట్‌కు తెస్తే క్వింటా రూ.250-600కు మించి కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల నుంచి ఆర్డర్లు తెచ్చి ఉల్లి ఎగుమతి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారని, ఎందుకు ఎగుమతి చేయలేకపోతున్నారని షర్మిల ప్రశ్నించారు. రైతులకు అన్యాయం జరుగుతుందంటే ఇక్కడే ఆమరణదీక్ష చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగిటి లక్ష్మి నరసింహా యాదవ్, మూలింటి మారెప్ప పాల్గొన్నారు.



# ఇమామ్‌లు మరియు మోజోన్ ల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 08 . పల్లె వెలుగు** నంద్యాల.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఇమామ్‌లుకు మరియు మోజోన్ లకు గౌరవ వేతనం / ప్రోత్సాహకం" అనే పథకాన్ని ప్రారంభించిందని. టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు .ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఏపీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఇమాముల సంఘం నంద్యాల అధ్యక్షులు అంజాద్ భాష తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం. "ఇమామ్‌లు మరియు మౌజాయిన్‌లకు గౌరవ వేతనం / ప్రోత్సాహకం" పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.90.00 కోట్లు (రూపాయలు తొంభై కోట్లు మాత్రమే) బడ్జెట్‌లో కేటాయించిందని, దీనిని ప్రభుత్వం ఇంకా మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాల కోసం గతు ప్రభుత్వంలో నిలిచిపోయిన రూ.45 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని. ఈ ప్రతిష్టాత్మక నిర?యం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి లబ్ధి చేకూరుతుందని ,5,000 మంది ఇమాములు, 5,000 మంది మౌజన్లు గత ఆరు నెలల గౌరవ వేతనాన్ని అందుకోనున్నారని. "చంద్రన్న ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, వైసిపి లో పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించింది అని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం విస్మరించడంతో 11 సీట్లకే పరిమితం అయ్యిందన్నారు తెలుగుదేశం పార్టీ హయంలో కడప లో హజ్ హౌస్ నిర్మిస్తే వైఎస్ జగన్ ప్రభుత్వం లో కనీసం సున్నం కూడా కొట్టలేకపోయినా వైసిపి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. హజ్ యాత్రకు మైనార్టీలకు లక్ష రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె దక్కుతుందన్నారు. హైదరాబాద్ లో హజ్ హౌస్ నిర్మించాలని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళడంతో 100 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టారన్నారని. మైనార్టీల సంక్షేమానికి కట్టుబడేది తెలుగుదేశం పార్టీ అని వైసిపి నాయకులు గుర్తించాలన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 8 పల్లె వెలుగు** వృత్తులలో ఉపాధ్యాయుల వృత్తి గొప్ప వృత్తిని సమాజానికి దిక్సూచి వారని సమాజాన్ని మేలుకొలిపేందుకు ఉపాధ్యాయుల వృత్తి ప్రధానమైనదని విద్యార్థులను భావి భారతపౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల వృత్తి కీలకమని రోటరీ క్లబ్ అధ్యక్షులు, పోలేపల్లె సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలో గురుపూజోత్సవం పురస్కరించుకొని కేపి జి స్కూల్లో రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణమాట్లాడుతూ రోటరీ క్లబ్ సమాజసేవ కార్యక్రమంలో ప్రజాసేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటుందన్నారు అలాగే. రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను గౌరవించడం చాలా సంతోషం హర్షినియమన్నారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీ ఎం సి వేణుగోపాల్,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం గౌరవంగా ఉందన్నారు, విద్యార్థికి విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి తోడ్పాటు అందించేందుకు ఉపాధ్యాయులు దోహదపడతారన్నారు. ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందన్నారు. రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు దైవం అన్నారు అందులో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువులను సన్మానించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి గురుపూజోత్సవం పురస్కరించుకొని ఇంతమంది గురువులను ఒకేరోజు రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో సన్మానించడం గురువుల మీద ఉన్న ప్రేమాభిమానాలు చూపారన్నారు. ఇన్నర్ విల్ అధ్యక్షులు కార్యదర్శి ఎర్ర నాగు కవిత బైసాని ఉమామహేశ్వరి ఇన్నర్ వీల్ రోటరీ క్లబ్ సేవ నివృత్తిని గురించి ప్రసంగించారు,మాజీ అధ్యక్షులు, విశ్రాంతి ప్రిన్సిపల్ శంకర్ రెడ్డి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు టంగుటూరి సత్యనారాయణ,, పేరూరు విజయ్ కుమార్, రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి , రత్నరాజు బ్యాంకు బాలిరెడ్డి, మా టీవీ ప్రసాద్ ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు గాయత్రి, గీత, సుబ్బలక్ష్మి,శ్రీలక్ష్మి స్వర్ణ పాల్గొన్నారు. రోటరీ క్లబ్, ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో కే పి జి స్కూల్ సంబంధించిన 70 మంది ఉపాధ్యాయులను శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం మంచి పరిణామంగా ఉందని రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ వారికి అభినందనలు తెలిపారు





# మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ చేసిందేమిటి?: మంత్రి కొల్లు రవీంద్ర

కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధికి, ఆస్తుల అమ్మకానికి మధ్య తేడా తెలియని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మచిలీపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, మెడికల్ కాలేజీలపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు.గత ప్రభుత్వ హయాంలో జగన్ వైద్య విద్య రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మచిలీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించిన మిగిలిన పనులను పూర్తి చేశామని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే, దానిపై కూడా వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. "పీపీపీ పద్ధతిలో కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటి?" అని ఆయన నిలదీశారు. అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని మంత్రి మండిపడ్డారు. తమ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. మెడికల్ కాలేజీల అంశంపై వాస్తవాలతో చర్చించేందుకు వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారా? అంటూ మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

## బతుకు బరువు.. ఉపాధి కరువు.. నేతన్నకు ఆర్థిక కష్టాలు

వైసీపీ ప్రభత్వ ఐదేళ్ల పాలనలో చేనేత రంగాన్ని పక్కన పెట్టింది. 2018 నుంచి బకాయిలను నిలిపివేసింది. కొన్ని చేనేత కార్మిక కుటుంబాలకే (%ఖుఅంశ్రీశీఎ ఔశీతీఎవతీం%) ఏడాదికి రూ.24 వేల చొప్పున ఇచ్చింది. కానీ, రోజువారీ పని కల్పించకపోవడంతో నేతన్నలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లాలో 39 చేనేత సహకార సంఘాలు ఉండగా, పెదన పరిసర ప్రాంతాల్లోనే 23 ఉన్నాయి. ఈ 33 సంఘాలకు, రూ.10 కోట్లకు పైగా బకాయిలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. ఆరేళ్లుగా చేనేత వస్త్రాలకు రిబేటు ఇవ్వకుండా నిలిపివేయడంతో ఈ సంఘాలన్నీ ఆర్థికపరమైన చిక్కుల్లో పడ్డాయి.

**పెరగని మజూరీ ధరలు** ఆరేళ్లుగా చేనేత వస్త్రాల మజూరీ ధరలు పెరగలేదని కార్మికులు చెబుతున్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకుని ఈ ధరలను పెంచాలని కార్మికులు కోరుతున్నారు. రూ.1,000 ధర పలికే చీరను నేస్తే కార్మికులకు కూలీగా కేవలం రూ.300 మిగులుతోంది. ఇందులో జీఎస్టీ రూ.120 వసూలు చేస్తుండటంతో భారం పడుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నికలు ఎప్పుడో..** వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు. అప్పట్లో ఆ పార్టీకి చెందిన రాజకీయ నిరుద్యోగులకు నామినేటెడ్ పద్ధతిలో ప్రతి ఆరునెలల కోసారి సంఘాల్లో త్రీమెన్ కమిటీల పేరుతో ఉపాధి కల్పించారు. దీంతో పూర్తిస్థాయి పాలకవర్గాలు లేక చేనేత సంఘాల్లో పరిపాలన దాదాపు కుంటుపడింది. వస్త్ర ఉత్పత్తి లేని సమయంలో పాలకవర్గాలు ఏవిధమైన చర్యలు చేపట్టకపోవడంతో సంఘాలు మూతపడే దశకు చేరుతున్నాయి. కూటమి ప్రభుత్వంలోనైనా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, ఆర్థిక వెసులుబాటు కల్పించాలని, ఈ రంగానికి జవసత్వాలు కల్పించాలని కార్మికులు కోరుతున్నారు.

**ఆదుకోని ఆప్కో** చేనేత వస్త్రాలను కొనేందుకు ఆప్కోను ఏర్పాటు చేశారు. అయితే, దీనిద్వారా చేనేత సంఘాల నుంచి వస్త్రాలు కొనట్లేదు. పవర్‌లూమ్స్‌పై తయారైన వస్త్రాలనే కొంటూ బిల్లులు మంజూరు చేస్తోంది. చేనేత వస్త్రాలను తక్కువ మొత్తంలో కొనుగోలు చేసినా బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. ఈ ప్రభావం చేనేత సంఘాలపై పడుతోంది. కార్మికులు తయారు చేసిన వస్త్రాలను సర్వశిక్ష ద్వారా కొంటామని ఆప్కో చెబుతోంది.

## ఒక మూగ బాలికను రక్షించలేకపోయింది ఈ ప్రభుత్వం!: రోజా

విశాఖపట్నంలో మతిస్థిమితం లేని 13 ఏళ్ల మూగ బాలికపై ఇద్దరు బాలురు అత్యాచారం చేయడం తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై వైసీపీ మహిళా నేత రోజా తీవ్రంగా స్పందించారు. "ఒక మూగ బాలికను కూడా రక్షించలేని ఈ ప్రభుత్వం ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే. ఇది మంచి ప్రభుత్వమా? రాక్షస ప్రభుత్వమా చంద్రబాబు గారూ? విశాఖపట్నం సీతమ్మధారలో మూగ బాలికపై ఇద్దరు అత్యాచారానికి పాల్పడడం మీ అసమర్థ పాలనకు నిదర్శం కాదా?" అంటూ రోజా తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

# యూరియా మాయ

తక్కువ. 45 కిలోల యూరియా బస్తా అసలు ధర రూ.2234. అయితే.. కేంద్ర ప్రభుత్వం రూ.1967 రాయితీ ఇస్తోంది. అంటే... బస్తా యూరియా రూ.266.50కే లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వం యూరియా సబ్సిడీ కోసం ఏటా రూ.2 లక్షల కోట్లకుపైగా వెచ్చిస్తోంది. అదే సమయంలో డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు రాయితీపోగా బస్తా రూ.1,350 నుంచి రూ.1,800 వరకు పలుకుతున్నాయి. యూరియా చౌక ధరకే లభిస్తుండటంతో... రైతులు దీనిపైనే ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారని, అవసరానికి మించి వాడుతున్నారని నిపుణులు చెబుతున్నారు.

**ఎక్కువ... తక్కువలు...** యూరియా అంటే... నత్రజని! పంట ఎదుగుదలకు ఇది ఉపయోగపడుతుంది. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలకు యూరియా ఎక్కువగా వాడుతున్నారు. కానీ...దీని వినియోగానికి ఒక లెక్క ఉంది. కోస్తా జిల్లాల్లో ఎకరాకు రెండున్నర బస్తాలు... ఉత్తర కోస్తా, ఇతర ప్రాంతాల్లో రెండు బస్తాల యూరియా వినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. కానీ... రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎకరాకు ఐదు నుంచి ఆరు బస్తాల యూరియా వినియోగిస్తున్నారు. మిశ్రమ ఎరువులతో పోల్చితే యూరియా ధర తక్కువ కావడం, ఎంత ఎక్కువ యూరియా వేస్తే అంత ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహాలే దీనికి కారణమని ఒక అధికారి వెల్లడించారు. యూరియా కష్టాలు, కొరతపై మీడియాలో వస్తున్న వార్తలతో రైతులు ఆందోళనకు గురవుతుండటం నిజం. దీంతో... 'ప్యానిక్ పర్చేజింగ్' (మనకు మళ్లీ దొరకవేమో అనే ఆందోళనతో ఇప్పటికిప్పుడు అవసరంలేకున్నా కొనడం) కూడా పెరిగిందనే వాదన వినిపిస్తోంది. కొన్నిచోట్ల వచ్చే రబీ సీజన్ కోసం నిల్వలు చేసుకుంటున్నారని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

**ఇతర అవసరాలకూ...** వ్యవసాయేతర అవసరాలకు కూడా యూరియాను వినియోగిస్తుండడం కొరతకు మరో కారణమని చెబుతున్నారు. పాల కల్తీ మొదలుకుని బీర్ల తయారీ వరకు యూరియాను వాడుతున్నారు. కొన్ని పారిశ్రామిక అవసరాలకూ ఉపయోగిస్తున్నారు. రైతుల పేరుతో కొనుగోలు చేసి, యూరియాను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు.. కొందరు వ్యాపారులు సిండికేట్‌గా మారి యూరియాను అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నట్టు తెలుస్తోంది. వీరికి అధికారులు సైతం సహకరిస్తున్నట్టు సమాచారం.

**అంతర్జాతీయ పరిణామాలూ...** యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. మన దేశం ఇప్పటికీ యూరియా కోసం దిగుమతులపైనే ఎక్కువ ఆధారపడుతోంది. అందులోనూ... భారత్‌కు రష్యా నుంచి ప్రధానంగా యూరియా వస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా దిగుమతులు తగ్గాయని చెబుతున్నారు.

**ఈ లెక్కన కొరతే ఉండొద్దు...** ప్రస్తుత ఖరీఫ్‌లో 78.75 లక్షల ఎకరాల సాధారణ సాగు విస్తీర?ంలో ఇప్పటి వరకు 59.35 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగులోకి వచ్చాయి. దీంతో ఈ సీజన్‌కు 6.22 లక్షల టన్నుల యూరియా అవసరమని అంచనా వేశారు. దీని ప్రకారం కేంద్రం నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి 3.77 లక్షల టన్నుల యూరియా వచ్చింది. ప్రారంభ నిల్వతో కలిపి 6.75 లక్షల టన్నులు ఉంది. ఇప్పటి వరకు 5.97 లక్షల టన్నుల యూరియాను విక్రయించారు. ప్రస్తుతం 77 వేల టన్నులు అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ తెలిపింది. అంటే... వ్యవసాయ అవసరాలకు యూరియా కొరత అనేదే ఏర్పడకూడదు. అయినా... కష్టాలు తప్పడంలేదంటే, ఎక్కడా తేడా వస్తోందనే కదా అర్థం! ప్రభుత్వం నిఘా పెట్టి అక్రమ తరలింపును నిరోధించాల్సిన అవసరం ఉంది. గత నెల చివరి వారంలో విజిలెన్స్ బృందాలు తనిఖీ చేసి 2,845 టన్నుల ఎరువుల్ని పట్టుకున్నారు. ఆ తర్వాత మళ్లీ తనిఖీల ఊసేలేదు. సమీక్ష అవసరం!: యూరియా సమస్యను పరిష్కరించేందుకు వచ్చే రబీ నుంచి ఈ-క్రాప్, ఆధార్ అనుసంధానంతో రైతులకు అవసరమైన మేరకే ఎరువులు ఇవ్వాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. కానీ, యూరియాతో సహా ఎరువుల సరఫరా, పంటలకు అధిక వాడకం, వ్యవసాయేతర అవసరాలకు తరలింపు వంటి అంశాలపై ప్రభుత్వం సమీక్ష చేయాల్సి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**పరిష్కారం ఏదీ?** ఎరువుల తయారీ కంపెనీలు యూరియాకు ఇతర ఉత్పత్తులు లింకు పెడుతున్నాయని డీలర్లు చెబుతున్నారు. దీంతో యూరియా కొనుగోలు చేయలేమని గత మే నెలలోనే డీలర్లు తేల్చి చెప్పారు. ఇప్పటికీ అధికారులు ఈ సమస్యను పరిష్కరించలేదు. ప్రభుత్వం కూడా 70% రైతుసేవా కేంద్రాలు, సహకార సంఘాలకు కేటాయించడంతో యూరియా అమ్మకానికి కొందరు డీలర్లు వెనుకాడుతున్నారు. దీంతో పలుకుబడి ఉన్న వ్యక్తులు రైతుల ముసుగులో సొసైటీలు, రైతు సేవా కేంద్రాల నుంచి ఎక్కువ మొత్తంలో ఎరువులు ఎత్తుకెళ్తున్నారన్న వాదన ఉంది. 'ఈ-పోస్' మిషన్లు లేకపోవడంతో కొంతమంది డీలర్లు తమ ఖాతాదారులకు, చెప్పిన ధరకు కొనే వారికే ఎరువులు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

# కర్నూలు మాధవ నగర్ లో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన గుంత




## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని మాధవ నగర్, అమ్మ హాస్పిటల్ మెయిన్ రోడ్డులో గత 25 రోజులుగా ఏర్పడిన ఒక భారీ గుంత ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో గుంత కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు కేవలం ఒక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే..** మాధవ నగర్ లోని అమ్మ హాస్పిటల్ వద్ద ప్రధాన రహదారిపై సుమారు 25 రోజుల క్రితం ఒక పెద్ద గుంత ఏర్పడింది. దీనిపై స్థానిక ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు మరియు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, పోలీసులు స్పందించి కేవలం "గుంత ఉంది, జాగ్రత్త" అంటూ ఒక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఈ గుంతను పూడ్చే ప్రయత్నం జరగకపోవడం గమనార్హం.

**ప్రమాదాల భయం..** రాత్రి వేళల్లో మరియు వర్షం పడినప్పుడు ఈ గుంత కనిపించక అనేక చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి గాయపడిన ఘటనలు కూడా ఉన్నాయని వారు తెలిపారు. ఆసుపత్రికి వెళ్లే రోగులు, వ ృద్ధులు, పిల్లలు సైతం ఈ గుంత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..** "25 రోజులుగా ఒక గుంత అలాగే ఉండటం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. మా ఫిర్యాదులను పట్టించుకోకుండా కేవలం బోర్డు పెట్టి వదిలేశారు. ఇది ఎంతవరకు సమంజసం?" అని స్థానిక నివాసి ఒకరు ప్రశ్నించారు. తక్షణమే కర్నూలు మున్సిపల్ కమీషనర్ ఈ సమస్యపై ద ృష్టి సారించి, త్వరితగతిన గుంతను పూడ్చి ప్రజలకు సురక్షితమైన రాకపోకలను కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**కమీషనర్ కు విజ్ఞప్తి:** కర్నూలు మున్సిపల్ కమీషనర్ మాధవ నగర్, అమ్మ హాస్పిటల్ మెయిన్ రోడ్డులోని ఈ గుంత సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.



# ప్రొద్దుటూరులో అడ్వాన్స్ లైఫ్ సేవ్ 108 సేవలు ప్రారంభం




**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 8పల్లె వెలుగు** కడపజిల్లా, ప్రొద్దుటూరులో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చేతుల మీదుగా భవ్య హ్రల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ( బీహెచ్ఎస్పిఎల్) అడ్వాన్స్ లైఫ్ సేవ్ 108 వాహనం,డిస్ట్రిక్ట్ మేనేజర్ సుబ్రమణ్యం,ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది .. ఈ సందరరేగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన 108 సేవలు అడ్వాన్సుడ్ గా ఉన్నాయని, ఏదైనా ఆపదలో ప్రాణాలను రక్షించే విధంగా ఇందులో పరికరాలు అమర్చారని ,ప్రతి ఒక్కరూ 108 సేవలు వినియోగించుకోవాలని అన్నారు .. డిస్టిక్ మేనేజర్ సుబ్రమణ్యం ,ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్ మాట్లాడుతూ వెంటి లేటర్ వంటి సదుపాయము లైఫ్ సేవ్ ఆన్ వీల్స్ అన్న ధోర ణిలో ప్రత్యేకంగా అమర్చారని ,అందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని ఈరోజు నుంచే ప్రొద్దుటూరులో ఇటువంటి సేవలు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రొద్దుటూరులో ఉన్న సిబ్బంది అందరూ మంచి ప్రతిభ కలిగిన వారని ,ప్రజలు 108 సేవలు వినియోగించుకోవాలని అన్నారు.



## పాణ్యం నియోజకవర్గంలో 52 మంది లబ్ధిదారులకు రూ. 42,73,515/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి పంపిణీ చేశారు.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లబ్దిదారుల వివరాలు:

జయరాన్ నాయక్: రూ. 64,200/-
సుంకులు: రూ. 38,727/-
ఓంకరమయ్య: రూ. 1,00,000/-
ఈడీగా గీతాంజలి: రూ. 2,01,268/-
గౌరెడ్డి చంద్ర రెడ్డి: రూ. 66,713/-
జీరెడ్డి లక్ష్మీ దేవి: రూ. 27,260/-
డి లక్ష్మీ దేవి: రూ. 54,186/-
ఉసుతేపల్లి సుశీలమ్మ: రూ. 1,97,602/-
ఉప్పరి గోనవరం శేఖర్ (మరణం): రూ. 1,26,312/-
లక్కం రాజు కరణం దేవరక్షిత్ (పిల్లవాడు): రూ. 19,500/- లక్కిరెడ్డి గారి బాల వెంకట రమణ రెడ్డి: రూ. 53,100/-
సురేంద్ర కుమార్ పుల్లయ్య ఆచారి: రూ. 54,077/-
గాలి రెడ్డి గారి వెంకటేశ్వరమ్మ: రూ. 18,532/-
ఉప్పలపాటి కళావతి: రూ. 92,226/-
చట్టాడ శ్రీ వైష?వ సౌమ్యశ్రీ: రూ. 46,038/-
చెర్ల రమాదేవి: రూ. 25,541/-
షేక్ నసీం: రూ. 30,786/-
ఎం హాజీరబీ: రూ. 55,000/-
కందుకూరి ప్రభావతి: రూ. 1,10,000/-
రోద్ద అనసూయమ్మ: రూ. 40,186/-
సర్వలో జయంత్ చైల్డ్: రూ. 46,400/-
ఎం సుబ్బయ్య: రూ. 73,350/-
షేక్ మా భాష: రూ. 81,647/-
తూర్పునాటి విషు?వర్ధనుడు: రూ. 30,70,42/-
గండ్ల విజయకుమార్ (మరణం): రూ. 73,642/-
పటాన్ జునేత్ ఖాన్: రూ. 20,100/-
సుబ్రహ్మణ్యం శీతలక్ష్మి: రూ. 1,35,000/-
గొల్ల దొడ్డి సుజాత: రూ. 58,174/-
దామోదరం ప్రభావతమ్మ: రూ. 42,495/-
దూదేకుల ఫాతిమాభి: రూ. 42,193/-
వంగాల అపర?: రూ. 45,545/-
కాకర్ల సుశీల: రూ. 41,870/-
మొగిలి బండి కరిమున్నీసా: రూ. 30,541/-
ముళ్ళ అబ్దుల్లా: రూ. 1,35,075/-
నరహరి వెంకటరమణయ్య: రూ. 30,000/-
నరహరి వెంకటేశ్వర్లు: రూ. 40,787/-
రొక్క మహేశ్వర్ రెడ్డి: రూ. 8,00,000/-
అచ్చుకట్ల ఆసియా (పిల్లవాడు): రూ. 2,00,776/-
బుల్లెద్దుల రమాదేవి: రూ. 30,000/-
తలారి రామక ృష?మ్మ: రూ. 55,000/-
టి రాధా: రూ. 32,255/-
కురువ మహిత్ (పిల్లవాడు): రూ. 20,484/-
గోగులు పెద్ద కాశన్న (మరణం): రూ. 1,35,408/-
కందుకూరు చంద్ర (మరణం): రూ. 52,016/-
ఇస్కాల వెంకటేశ్వర్లు: రూ. 30,786/-
బోయ మద్దమ్మ: రూ. 40,292/-
నాయక పార్వతమ్మ: రూ. 55,000/-
బాల్లడ్డ శిరీష: రూ. 33,044/-
డబ్బులు రంగమ్మ: రూ. 49,077/-
షాపూరి రామాంజనేయుడు: రూ. 78,800/-
కుమ్మరి రాముడు: రూ. 52,543/-
బరికి రాజేశ్వరి: రూ. 42,919/-
పుష్ప తేజ (పిల్లవాడు): రూ. 40,000/-

# ప్రతి ఆటో డ్రైవర్ కి వాహన మిత్ర ద్వారా 25 వేల రూపాయలు ఇవ్వాలి. సిఐటియు డిమాండ్.




**పల్లె వెలుగు నంద్యాల.** ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు రూ? 25000/-లు ఇవ్వాలని, వాహనమిత్ర పథకం కింది సంవత్సరానికి రూ? 25000/-లు ఇవ్వాలని, డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ఆర్టిఒ ఆఫీసులోనే కొనసాగించాలి. భారత న్యాయసంహిత (బి.యన్.యస్) 1-2 సెక్షన్లను రద్దుచేయాలని, ఓలా, ఊబర్, ర్యాపిడ్ యాప్లను రద్దుచేయాలని సిఐటియు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా ఆటోలతో ర్యాలీ నిర్వహించారు . అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చైన్ సింగ్ జిల్లా నాయకులు నాగరాజు, నరసింహ, ఇబ్రహీం, ఓబులేసు, వీరితో పాటు నంద్యాల సిరివెళ్ల మహానంది పాణ్యం మండలాల ఆటో డ్రైవర్లు వందమంది పాల్గొనడం జరిగింది.

అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చైన్ సింగ్, నరసింహ, నాగరాజు, ఇబ్రహీం, ఓబ్లేసులు మాట్లాడుతూ ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కిందా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వల్ల ప్రయానికులనే నమ్ముకొని ఆటోలను నడుపుకుంటూ జీవనం చేస్తున్న లక్షలాదిగా వున్న ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా తయారైంది. ప్రయాణికులు లేక బాడుగలు తగ్గడం వల్ల కుటుంబపోషన ఇబ్బందికరంగా మారుతుంది. ప్రైవేట్ ఫైనాన్స్ కంతులు చెల్లించలేక ఇబ్బందిపడాల్సి వస్తుంది. ఉచిత బస్సులవల్ల నష్టపోతున్న లైసెన్సు కలిగిన ప్రతి ఆటోడ్రైవరుకు రూ? 25000/-లు ఇవ్వాలని, వాహన మిత్రపథకాన్ని అమలు చేస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదు. వెంటనే వాహన మిత్ర పథకాన్ని అమలుచేయాలని, రిజిస్ట్రేషన్లు ఫిట్నెస్ సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్స్ టెస్టింగ్ చేసే ట్రాక్ లను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పి ఆటోమేటిక్ సెన్సార్ టెస్టింగ్ ట్రాక్ సిస్టం ద్వారా వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్స్, రిజిస్ట్రేషన్లు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, ఆర్టీఏ కార్యాలయాల్లోనే డ్రైవింగ్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేశారు. ఇప్పటికే రవాణా రంగం వివిధ జీవోలతో సంక్షోభంలో ఉన్నది. పెరిగిన నిత్యవసర ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు ఇన్సూరెన్స్ రేట్లు గ్రీన్ టాక్సు లైఫ్ టాక్సు ఇలా అనేక రూపాల్లో ప్రభుత్వానికి చలానల రూపంలో వేలాది రూపాయలు చెల్లిస్తూ, చాలీచాలని ఆదాయంతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వాహనాల సామర్థ్యపరీక్షల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది. మంత్రి లోకేష్ పాదయాత్ర సందరరేగా డ్రైవర్లను అదుకుంటానని చెప్పాడు తప్ప ఇంతవరకు ఏవిదంగా అదుకుంటాడో తెలపలేదు. వాహన మిత్ర పథకం కింది సంవత్సరానికి 25000/-లు ఇవ్వాలని సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నది. ఓలా, ఊభర్, ర్యాపిడ్ యాప్లు విచ్చలవిడిగ ఆటోడ్రైవర్లను దోపిడిచేస్తున్నారు. నిబందనలకు విరుద్దంగా రవాణ వాహనం కాని టూవీలర్ బైక్ పై ప్రయాణికులను చేరవేస్తున్నారు. వీటి వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. తక్షణమే ప్రైవేట్ యాప్లను రద్దుచేసి ప్రభుత్వామే యాప్పు నడపాలని సిఐటియు గా డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి

### పి పి పి విధానాన్ని రద్దు చేయాలి
### ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాలను ప్రైవేటుకరణ ఆపాలి
### విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 9** ఆదోనిలో ఆరెకల్ దగ్గర నిర్మిస్తున్న మెడికల్ కాలేజీనీ ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని, పి పి పి విధానాన్ని రద్దు చేయాలని,

వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయరాదని సోమవారం విశ్వ నారాయణ జూనియర్ కాలేజీ నుంచి రాయల్ ఎసీర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి రోడ్ల పైన పెద్ద ఎత్తున విద్యార్థి సంఘం నాయకులు ధర్నా చేపట్టారు పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ వైద్య కళాశాలలను ప్రజలకు సరైన వైద్యం విద్యార్థులకు సరైన విద్య అందుతుందనే ఉద్దేశంతో గత వైఎస్ఆర్సిపి అయంలో లో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థులుకు, ప్రజలకు అన్యాయం చేస్తూ పి పి పి పద్ధతిలో కొనసాగిస్తామని క్యాబినెట్ మీటింగ్ లో నిర?యం తీసుకున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రజలు విద్యార్థులను ద ృష్టిలో ఉంచుకొని 2020 సంవత్సరంలో ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మించడానికి అప్పటి వైద్య శాఖ మంత్రి అల్లా నాని పలుచోట్ల స్థల పరిశీలన చేసి చివరికి అరెకల్ గ్రామం వద్ద మెడికల్ కాలేజ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు %చీన% 167 పక్కన 48.44 ఎకరాల స్థలంలో 475 కోట్ల ప్రతిపాదనతో 40 పడకలతో ఆసుపత్రి, 100 సీట్లతో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ మరియు హాస్టల్ కొరకు 2021 లో వర్చువల్ పద్ధతి నిర్వహించడం జరిగింది. దీనిని ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య మెడికల్ కళాశాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ పట్టణ కార్యదర్శి రాజేష్ డి ఎస్ ఎఫ్ ముఖ్య నాయకులు వినోద్ నరసింహులు ఇస్మాయిల్ రామక ృష? కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (08.09.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది.కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వా ములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించ బడ్డాయి.

తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గరాళేయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి.

# ఇమామ్, మౌజన్ వేతనాల కోసం నంద్యాలలో వైఎస్ఆర్సిపి నిరసన ర్యాలీ.




**పల్లె వెలుగు నంద్యాల.** ఇమామ్ మౌజన్ వేతనాల కోసం నంద్యాల వైయస్సార్సీపి నాయకులు కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్సీ ఈసాక్ బాషా మాట్లాడుతూ ఇమామ్ మరియు మోజోన్లకు బకాయిపడిన గౌరవ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. అత్యంత ముఖ్యముగా ముస్లిం మత పెద్దలైన ఇమాములకు నెలకు పదివేల రూపాయలు మౌజన్ లకు 5000 గౌరవవేతాన్ని గత 11 నెలలుగా ప్రభుత్వం నిలిపివేసిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏ విధముగాను మంచి చేయడం లేదని ఇసాక్ భాషా విమర్శించారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వమం అమలు చేయడంలో విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసనకారులు ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జాయింట్ కలెక్టర్కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

# డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైకల్య శాతం తగ్గింపు పై నిరసన కార్యక్రమం.

**పల్లె వెలుగు నంద్యాల .** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డిజేబుల్డ్ రైట్స్ వెలేారే అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు మరియదాసు ఆధ్వర్యంలో వైకల్య శాతం తగ్గింపు పై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా మస్తాన్ వలి, మరియదాసు మాట్లాడుతూ దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ల విషయంలో వైకల్య శాతం తగ్గించడం వలన అర్హులైన దివ్యాంగులకు తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. పుట్టుకతో వివిధ రకాల వైకల్యాలతో పుట్టిన దివ్యాంగులకు వయస్సు రీత్యా వైకల్యం పెరగాలే కానీ ఉద్దేశ పూర్వకంగా తగ్గించడం మంచి పద్ధతి కాదని, 2009 నుండి 2019 వరకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం సదరం సర్టిఫికెట్లను మంజూరు చేసి తదుపరి స్లాబ్ సిస్టం ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రీ - వెరిఫికేషన్ కార్యక్రమంలో వైద్యులకు కు అవగాహన లేక పోలియో ఉన్నదివ్యాంగులకు కూడా వైకల్య శాతాన్ని భారీగా తగ్గించి, తొలగించడం దీనివలన రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది దివ్యాంగులు ఆవేదన చెందుతున్నారు. అనర్హులను తొలగించే కార్యక్రమంలో అర్హులైన దివ్యాంగులకు వైద్యులు ఉద్దేశ్యపూర్వకంగా వైకల్యా శాతాన్ని తగ్గించడం వలన అర్హులైన దివ్యాంగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వివిధ రకాల సంక్షేమ పథకాలు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, వివిధ రకాల ఉపకరణాలు, భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి, రక్షణ తదితర రంగాల్లో అవకాశాలను పొందలేని పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేస్తూ, త్వరలో కూటమి ప్రభుత్వం 1.07 లక్షల విలువ గల త్రీ వీలర్ స్కూటీలను 875 మందికి ఉచితంగా పంపిణీ చేస్తామన్న తరుణంలో వైకల్యశాతాన్ని తగ్గించడం వలన వయస్సురీత్యా ఎక్కువ మంది దివ్యాంగులు వినియోగించుకోలేని పరిస్థితి, అలాగే 2016 -వికలాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించిన లక్ష్యాలను ప్రభుత్వం లక్షలాది మంది దివ్యాంగులకు సత్వర న్యాయం జరిగేలా ప్రక్షాళనలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రుద్రవరం మండల మహిళా అధ్యక్షురాలు శివ నాగమ్మ, రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్, సభ్యులు ఖాదర్ బాషా,గోపాల్, ఎల్లయ్య, సత్తార్ బాషా, లింగమ్మ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# కనీస సౌకర్యాలు లేని ప్రభుత్వ హాస్పిటల్







### సిబ్బంది కొరతతో బాధపడుతున్న స్టాఫ్, పలుమార్లు ప్రభుత్వానికి తెలిపిన పట్టించుకోని ప్రభుత్వం

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పూర్తిగా హాస్పిటల్ నిర్మించింది

### కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హాస్పిటల్ కి సంబంధించి వసతులు కల్పించలేక పోతుంది

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్8 ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి,అక్కడ ఉన్న ఆఫీస్ స్టాఫ్ తోను, పేషంట్లతోనూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్లో వసతులను, మెడిసిన్ స్టాకును చిన్నపిల్లల వార్డులను జనరల్ వార్డులను,స్కానింగ్ సెంటర్ ను,ల్యాబ్ లను, ఆపరేషన్ థియేటర్లను, కాన్పు వార్డులను పరివేక్షించారు. బుట్టా రేణుక మాట్లాడుతూ హాస్పిటల్లో కనీస సౌకర్యాలు కూడా లేవు, చిన్న పిల్లలకు సంబంధించి డాక్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు దాదాపు రోజుకు 200 మంది చిన్న పిల్లలు జ్వరాలతో హాస్పిటల్ కి వస్తున్నారు కానీ సూపర్ డెంట్ తో పాటు ఇంకొక డాక్టర్ మాత్రమే ఉన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం స్టాఫ్ ను ఇవ్వాలని,ల్యాబ్ లో సంబంధించిన కిట్లు సరిగా లేక టెస్టులు చేసి రిజల్ట్ కొరకు 5 రోజులు వేచి ఉండాలని,100 పడకల హాస్పిటల్లో బెడ్స్,మంచాలు సరిగా లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని,ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాస్పిటల్ కి వస్తారని కనీస సౌకర్యాలు, భోజనాలు చేయడానికి సరైన వసతులు లేవు అని, వచ్చిన ప్రజలు ఓపి తీసుకోవాలంటే ఎండలోను వానలోను తప్పనిసరిగా నిలబడాలని వాటికి షెడ్లు నిర్మించాలని,హాస్పిటల్ చుట్టుపక్కల కాంపౌండ్ వాల్ లేక పందులు,కుక్కలు హాస్పిటల్ వెలుపులకి వస్తున్నాయని, హాస్పిటల్ చుట్టుపక్కల చెత్త చెదారులతో నిండి వచ్చిన ప్రజలకు ఇంకా రోగాలు వస్తాయని భయపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, కౌన్సిలర్ నీలకంఠ పట్టణ జనరల్ సెక్రటరీ అల్తాఫ్, చేనేత మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ మధుబాబు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్,ఎమ్మిగనూరు మండలం యూత్ అధ్యక్షులు బసిరెడ్డి, 5 వ వార్డ్ ఇబ్రహీం, స్టూడెంట్ వింగ్ సోమశేఖర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ మంజునాథ్, తిమ్మాపురం బజారి, కడవెళ్ల ఉరుకుందు,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాందు బాషా, సోషల్ మీడియా ఆసిఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గంగా మాత విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

### గంగా మాత చిత్రపటానికి మాలలతో అలంకరించిన దృశ్యం

### ఉత్సవ మూర్తికి అలంకరించిన దృశ్యం.

### గంగామాతను ముచ్చటగా అలంకరించిన దృశ్యం.

### పల్లకిలో ఊరేగింపు చేసిన దృశ్యం.



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 8 ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని 75వ విగ్రహా ప్రతిష్టా మహోత్సవము సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం కన్నుల పండుగగా జరిగింది. గంగా భవాని మాత విగ్రహానికి, ఉత్సవమూర్తికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు భక్తుల సందడి మధ్య ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగపుత్ర సంఘం నాయకులు, గంగాభవాని సేవా సంఘం సేవకులు తెలుగు ఈరన్న, ఆటో వెంకటేష్, మేఘనాథ్, బేల్దారు శ్రీనివాసులు, రాయచూర్ నగేష్, రామాంజనేయులు, క ృష?మూర్తి, దుల్లయ్య, మునిసిపల్ వీరేష్, సూర్య ప్రకాష్, టీచర్ రంగన్న, మైలప్ప ఈరన్న, మార్కెట్ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

### గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న



ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కనకవీడు గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు రైతు భరోసా కేంద్రం నుండి 280 యూరియా బస్తాలను 94 మంది రైతులకు యూరియా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ రవి ,రఘువీరా, పోలీస్ మునీర్, గ్రామ టిడిపి అధ్యక్షులు డబ్బా ఈరన్న ,బూత్ కన్వీనర్లు హనుమంతు, మాన్దొడ్డి ఈరన్న , డీలర్ దుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసులో ముగ్గురు అరెస్టు, మిగతా ఇద్దరు పరారీ




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తులు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ వివరాలను కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

**ఘటన వివరాలు** సెప్టెంబర్ 1, 2025న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో రాధాక ృష? థియేటర్ సమీపంలోని మడ్డియాన్ కి మసీదు వద్ద షేక్ ఇజహర్ అహ్మద్ తన తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్‌తో కలిసి నమాజ్ చేసుకుంటున్నాడు. నమాజ్ అనంతరం బయటకు రాగానే పాత గొడవలు, మనస్పర్థల కారణంగా నిందితులైన షేక్ ఇరానే సలీం, షేక్ జాహీన్ అహ్మద్, ఎస్.ఎం.డి. ఇరాజే, ఇమ్రాన్, యూసుఫ్‌లు ఇజహర్‌పై కత్తులతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఇజహర్‌ను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు మ ృతి చెందాడు.

ఈ ఘటనపై షేక్ ఇజహర్ అహ్మద్ తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూలు ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితుల అరెస్టు** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం మేరకు, సెప్టెంబర్ 8న ఉదయం 11:30 గంటలకు కర్నూలులోని జొహరాపురం పక్కి మసీదు వద్ద ముగ్గురు నిందితులైన షేక్ ఇరానే సలీం (30), షేక్ జాహీన్ అహ్మద్ (22), ఎస్.ఎం.డి. ఇరాజే (27)లను అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన మూడు కత్తులు, ఏపీ21-బీఎం-4139 నంబరు గల హొండా యాక్టివా స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు ఇమ్రాన్, యూసుఫ్‌ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ ప్రెస్ మీట్‌లో కర్నూలు డీఎస్పీతో పాటు సీఐ పార్థసారథి, ఎస్సై తిమ్మారెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్లలో సక్రమంగా పంపిణీ కానీ యూరియా

### పంచామంటున్న వ్యవసాయ శాఖ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 8: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు యూరియాను సక్రమంగా పంపిణీ చేయలేదని సోమవారం జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియాకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో దాదాపు 2000 ఎకరాలు వరకు బాగానే ఉందని ఇప్పటివరకు రెండు వేల బస్తాలు దాకా ఎరువులు వస్తే వ్యవసాయ శాఖ అధికారులు సక్రమంగా పంపిణీ చేయక అవినీతికి పాల్పడ్డారని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**సక్రమంగా పంపిణీ చేశాం – వి ఏ ఏ అశోక్** ఎర్రగుంట్ల గ్రామంలో రైతులకు యూరియాను సక్రమంగా పంపిణీ చేయడం జరిగిందని ఆ గ్రామ వ్యవసాయ నాయకులు అశోక్ వివరించారు. ఎర్రగుంట్ల గ్రామానికి 7 లారీల యూరియా అంటే 1800 బస్తాల దాకా యూరియా వచ్చిందని చెప్పారు. మొదట్లో ఒక్కో పాసు పుస్తకానికి ఒక్కొక్క రైతుకు మూడు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈనెల 5వ తేదీన 2 లారీలలో 532 బస్తాలు వచ్చాయని ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశామని అన్నారు. తమకు సక్రమంగా ఎరువులు పంపిణీ జరగలేదని ఆరోపణ చేసిన రైతులకు యూరియా పంపిణీ చేశామని అన్నారు. మల్లు స్వామి రెడ్డి అనే రైతుకు పది బస్తాలు, అయ్యలప్ప అనే రైతుకు మొదటి విడత 9 బస్తాలు రెండవ విడత ఆరు బస్తాలు యూరియా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జే సుబ్బారెడ్డి అనే రైతుకు నాలుగు పాసు పుస్తకాలు తీసుకొని వస్తే 12 బస్తాల యూరియా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఏ రెడ్డి సుధాకర్ రెడ్డి కి ఏడు బస్తాలు,మనోజ్ కుమార్ రెడ్డికి ఆరు బస్తాలు, దే రెడ్డి మధుసూదన్ రెడ్డికి 12 బస్తాలు చొప్పున రైతులందరికీ పాసుబుక్కులు ఆధారంగా యూరియాను పంపిణీ చేయడం జరిగిందని వీఏ ఏ అశోక్ వివరించారు.

# రైతులను నట్టేట ముంచిన చంద్రబాబు





### కనీస అవగాహన లేని వారికి మంత్రి పదవులు

### అన్నదాతల వెన్నంటి ఉండే పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

### మండల అధ్యక్షులు జె. శివారెడ్డి గౌడ్, జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి

### రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి

### రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మి కాంత్ రెడ్డి

### రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి,

నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్8 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ 9న 'అన్నదాత పోరు' జయప్రదానికి పిలుపు నిచ్చారు. రైతులను చంద్రబాబు సర్కారు అన్నివిధాలుగా నట్టేట ముంచిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్,జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి,నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ డివిజన్లలో నిరసన ప్రదర్శన, ఆర్డీఓలకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమ పోస్టరును ఆదివారం స్థానిక కోన చాంబర్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. చంద్రబాబు సర్కారు వచ్చాక పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. రైతులకు రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఆయన మోసం చేశారని గుర్తు చేశారు. కనీస అవగాహన లేని అచ్చెన్నాయుడుకు మంత్రి పదవి ఇచ్చి రైతులను అయోమయానికి గురి చేశారన్నారు. రైతులను ఎరువుల కోసం క్యూలో నిలబెడితే తప్పేంటంటూ పేర్కొనడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతోందన్నారు. వైఎస్ జగన్ హయాంలో మేలు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు రైతుల పట్ల ప్రతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని గుర్తుచేశారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయటంతోపాటు శాశ్వత ఉద్యో గులను కూడా నియమించారన్నారు. రైతులను నేరుగా సేవలు అందేలా క ృషి చేశారని గుర్తు చేశారు. ఈ క్రాప్ బుకింగ్లు కూడా వెనువెంటనే చేయటంతోపాటు రూ.730 కోట్లు రైతులకు సంబంధించిన బీమా రుసుము కూడా చెల్లించారని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనం నుంచి దిగుబడి వరకు అనేక జాగ్రత్తలు తీసుకున్నార న్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వంగా ఆయన వ్యవహరించారన్నారు. నేడు రైతులు యూరియా కోసం బారులుతీరాల్సిన దుస్థితి నెల కొందన్నారు. అధికారులు కూడా యూరియా బ్లాక్ లోకి వెళ్లినా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. 'అన్నదాత పోరు' జయప్రదానికి పిలుపుఈ నెల 9వ తేదీన ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయం దగ్గర శ్రీమతి బుట్టా రేణుక ఆధ్వర్యంలో రైతులకు అండగా అన్నదాత పోరు నిరసన కార్యక్రమం ఉదయం 09.30 గంటలకు ఉంటుందని చెప్పారు. కావున నందవరం మండల నాయకులు,కార్యకర్తలు,రైతులు, అభిమానులు అందరు రేపు ఉదయం 7:30 గంటల ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ నందు గల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకోవాలని అక్కడి నుండి ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయానికి వెళ్లి శాంతియుతంగా నిరసన తెలియజేసి, సబ్ కలెక్టర్ కి రైతుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్లు పార్టీ శ్రేణులతో కలసి మండల కన్వీనర్ శివారెడ్డి విడుదల చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకోటేశ్వర్ రెడ్డి,జిల్లా డాక్టర్ విభాగ అధ్యక్షులు హరి రెడ్డి,జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి రమేష్,వాలంటీర్ విభాగజిల్లా ప్రధాన కార్యాదర్శి బాలక ృష?,జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ఆర్.టి.ఐ విభాగ అధ్యక్షులు రాజా శరత్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష నది కైరావడి క ృష?మూర్తి, వెంకటేష్, మిట్ట సోమాపురం నరసింహులు, తయన్న, బొజ్జన్న, నరసింహులు, శ్రీకాంత్, గోవిందు, వెంకటేష్, బి. నరసింహులు, బి. రాజు,జోహారాపురం, సంజీవ రెడ్డి, బాలనాగి రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, జూరుజాల వీరాస్వామి, కోట వీరేష్, భీముడు, ఈశ్వర్ రెడ్డి, రాయిచోటి నరసింహ రెడ్డి, నరసింహులు, ప్రభాకర్, నారాయణ, సతీష్, రామాంజి నేయులు, శేఖర్, బీరప్ప, రామక ృష?, చిన్న అనుమంతు, హేలహర్వి తిమప్ప, బుదరు లక్ష్మన్న, ధర్మాపురం రాఘవ రెడ్డి, సుధాకర్,ఖాసీం, నరసన్న,నారాయణ, జగ్గపురం కోతి ఈరన్న, నరసరాజు, బాపురం రాముడు, పెద్ద కొత్తిలి నరసింహులు, రాముడు, రామచంద్ర, బాలరాం, ప్రతాప్, రంగన్న, నరసప్ప, ఏలీయా, బాబు, నాగేంద్ర, కనకవీడు నాగరాజు. పెద్ద నరసింహులు. పెద్ద ఈరన్న. చంద్రబాబు. కురువ. ఈరన్న. శేఖర్. ఎలక నరసింహులు. చిన్నయ్య. జయరాముడు. ఎలక ఈరన్న. చిన్న ఈరన్న, వివిధ గ్రామ పంచాయితీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, పాల్గొన్నారు.



# సదాపురం గ్రామంను మున్సిపాలిటీ లోకి విలీనం చేయరాదు

### మున్సిపాలిటీ నిర్ణయుం పై సాదా పురం గ్రామం ప్రజలు ఆగ్రహం

ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 9 సాదాపురం గ్రామంలో మున్సిపాలిటీలో విలీనం చేయరాదని సోమవారం సబ్ కలెక్టర్ భరద్వాజ్ గారికి వినతి పత్రం అందించారు ఈ సందరేగా సాదాపురం గ్రామ మాజీ సర్పంచ్ రంగస్వామి మాట్లాడుతూ సాదాపురం గ్రామాన్ని గ్రామంగా ఉంచాలని మున్సిపల్ లో విలీనం చేయరాదని అన్నారు మా గ్రామాన్ని మున్సిపాలిటీ లోకి విలీనం చేస్తే మా గ్రామం ఎక్కువ వ్యవసాయంపై ఆధారపడి ఉందని ఇంకా వెనుకబడి ఉందని కాబట్టి మాకు ఇంకా పది సంవత్సరాలు వరకు సాదా పురం గ్రామం పంచాయతీ కింద ఉండాలన్నారు మా గ్రామం ఆదోని పట్టణానికి మూడు కిలోమీటర్లు దూరంలో ఉంది మా గ్రామంలో చాలా మంది ఉపాధి పనికి వెళ్తున్నారన్నారు నాగేంద్ర అడ్వకేట్ మాట్లాడుతూ సాదాపురం గ్రామంను మున్సిపాలిటీలో విలీనం చేయరాదని అన్నారు ఒకవేళ విలీనం చేస్తే నిధులు గ్రామపంచాయతీ రావు అన్నారు అలాగే సాదాపురం గ్రామాన్ని ఎలక్షన్ జరపాలన్నారు ఎలక్షన్ జరిగితే పంచాయతీ ఏర్పడుతుంది పంచాయతీ సంబంధించిన నిధులు వస్తాయి అప్పుడు గ్రామం అభివ ృద్ధి చెందుతుందన్నారు ఇంకా పది సంవత్సరాలు వరకు పంచాయతీ కిందనే ఉండాలని ఆయన అన్నారు అలాగే ఇప్పుడే మున్సిపాలిటీలో కలిపితే సాదాపురం గ్రామ ప్రజలు చాలా పేద ప్రజలు కాబట్టి టాక్స్ కరెంట్ బిల్లు ఇలాంటివి కట్టుకోలేరన్నారు ఇప్పుడు ఎలాగో ఆదోని జిల్లా చేయాలని నాలుగు మండలాలకు విభజించాలని ప్రపోజల్ పెట్టినారు కాబట్టి అందులో సాదాపురం గ్రామం మండలం కింద పెట్టాలని సబ్ కలెక్టర్ భరద్వాజ్ గారికి వినతి ఇచ్చామన్నారు ఈ కార్యక్రమంలో శేఖర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## పాండవగల్లు పెద్ద చెరువు సమస్యపై సిపిఎం ధర్నా

### తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన..

### చెరువు సమస్య పట్టించుకోకపోతే ఎమ్మెల్యే పార్థసారథిని గ్రామంలో అడుగుపెట్టనివ్వం - సిపిఎం హెచ్చరిక




**ఆదోని,అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 9** పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. గ్రామం నుండి ప్రారంభమైన ర్యాలీ ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగి అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులు మాట్లాడుతూ %--% "సర్వే నెంబర్ 135లో ఉన్న 20 ఎకరాల పెద్ద చెరువు కేసు హైకోర్టులో పెండింగులో ఉంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంకా నెరవేరలేదు. ఐదు గ్రామాల ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యను అధికారులు ప్రత్యేకంగా తీసుకోవాలి. ఎంఎల్ఏ పార్థసారథి అసెంబ్లీలో అనేక సమస్యలు ప్రస్తావించినా పెద్ద చెరువు అంశం మాత్రం పక్కనపెట్టారు. ఇకనైనా వెంటనే పరిష్కారం చూపాలి. లేదంటే గ్రామంలోకి అడుగుపెట్టనివ్వమని హెచ్చరిస్తున్నాం" అని అన్నారు. మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ %--% "ఎన్నికల ముందు వచ్చిన ఎమ్మెల్యే గారు వారంలో సమస్య పరిష్కరిస్తానన్నారు. కానీ 15 నెలలు గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రెవెన్యూ అధికారులు కేసు పురోగతిని గ్రామ ప్రజలకు క్రమం తప్పకుండా తెలియజేయాలి" అని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెలలోనే హైకోర్టుకు వెళ్లి పెద్ద చెరువు సమస్యపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే.రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు పాండురంగ, శాఖ కార్యదర్శులు గోవిందు, అనీఫ్ బాషా, పార్టీ సభ్యులు క ృష?, హనుమంత రెడ్డి, కె.నర్సిరెడ్డి, వై.తాయన్న, భీమాంజనేయులు, కె.హనుమంత రెడ్డి, ఎస్.నాగరాజు, రమేష్, కొండయ్యతో పాటు పార్టీ సానుభూతిపరులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ సక్రమంగా లేదంటూ కలెక్టర్ కు ఫిర్యాదు

### పంచామంటున్న వ్యవసాయ శాఖ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 8:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు యూరియాను సక్రమంగా పంపిణీ చేయలేదని సోమవారం జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియాకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో దాదాపు 2000 ఎకరాలు వరకు మా గాణి భూములు ఉన్నాయని ఇప్పటివరకు రెండు వేల బస్తాలు దాకా ఎరువులు వస్తే వ్యవసాయ శాఖ అధికారులు సక్రమంగా పంపిణీ చేయక అవినీతికి పాల్పడ్డారని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**సక్రమంగా పంపిణీ చేశాం - వి ఏ ఏ అశోక్** ఎర్రగుంట్ల గ్రామంలో రైతులకు యూరియాను సక్రమంగా పంపిణీ చేయడం జరిగిందని ఆ గ్రామ వ్యవసాయ నాయకులు అశోక్ వివరించారు. ఎర్రగుంట్ల గ్రామానికి 7 లారీల యూరియా అంటే 1800 బస్తాల దాకా యూరియా వచ్చిందని చెప్పారు. మొదట్లో ఒక్కో పాసు పుస్తకానికి ఒక్కొక్క రైతుకు మూడు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈనెల 5వ తేదీన 2 లారీలలో 532 బస్తాలు వచ్చాయని ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశామని అన్నారు. తమకు సక్రమంగా ఎరువులు పంపిణీ జరగలేదని ఆరోపణ చేసిన రైతులకు యూరియా పంపిణీ చేశామని అన్నారు. మల్లు స్వామి రెడ్డి అనే రైతుకు పది బస్తాలు, అయ్యలప్ప అనే రైతుకు మొదటి విడత 9 బస్తాలు రెండవ విడత ఆరు బస్తాలు యూరియా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జే సుబ్బారెడ్డి అనే రైతుకు నాలుగు పాసు పుస్తకాలు తీసుకొని వస్తే 12 బస్తాల యూరియా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఏ రెడ్డి సుధాకర్ రెడ్డి కి ఏడు బస్తాలు,మనోజ్ కుమార్ రెడ్డికి ఆరు బస్తాలు, దే రెడ్డి మధుసూదన్ రెడ్డికి 12 బస్తాలు చొప్పున రైతులందరికీ పాసుబుక్కులు ఆధారంగా యూరియాను పంపిణీ చేయడం జరిగిందని వీఏ ఏ అశోక్ వివరించారు.




## నానో యూరియా అవగాహన కార్యక్రమం

### వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ కలిసి రైతులకు అవగాహన కార్యక్రమం. - ఆదోని మండల వ్యవసాయ అధికారి సుధాకర్.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 8** ఈరోజు ఆదోని మండలంలోని ఆరెకల్ గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ కలిసి నానో యూరియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు యూరియా అధికంగా వాడటం వలన కలిగే నష్టాల గురించి తెలియజేశి అలాగే నానో యూరియా వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు.నానో యూరియా అనేది సాధారణ యూరియా కు ప్రత్యామ్నాయం.ఇది ద్రవరూపంలో లభిస్తుంది మరియు పంటలపై పిచికారి రూపంలో పిచికారి చేసుకోవచ్చు. నానో యూరియా ద్వారా పంటలకు అవసరమైన నత్రజని ఆకుల ద్వారా నేరుగా శోశించబడుతుంది దీనివలన పంటల పెరుగుదల మెరుగవుతుంది ఒక లీటరు నానో యూరియా బాటిల్ ఒక సాధారణ యూరియా బస్తా తో సమానం దీనివలన రైతుల ఖర్చు తగ్గి నికర ఆదాయం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రఘువరన్ మాట్లాడుతూ రైతులకు ఉల్లి పంటలో సస్యరక్షణ చర్యలు తెలియజేశారు అదేవిధంగా ఉల్లి పంట వేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అలాగే ఉల్లి వేసే రైతులు అందరూ ఒకేసారి పంట కోత చేయకుండా పూర్తిగా ఉల్లి పరిపక్వత చెందిన తర్వాత మాత్రమే పంట కోత చేయగలరని తెలియజేస్తూ వారందరికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉల్లి కి క్వింటాలకు 1200 రూపాయలు మద్దతు ధర ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి సతీష్, గ్రామ వ్యవసాయ సహాయకులు రామక ృష? గ్రామీణ రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.



## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



**పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**

**అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.**


**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .**

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 08** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంత ృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు.స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. 1.ఆదోని పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నాము,కానీ ఇప్పటివరకు ఇంటి స్థలం కానీ లేదు దయతో విచారణ చేసి ఇంటి పట్టా మంజూరు చేయాలని ఆదోని పట్టణానికి చెందిన వై రాజేశ్వరి అర్జీ సమర్పించుకున్నారు. 2.ఆదోని డివిజన్లో రైతులకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తి స్థాయిలో చేయాలని రైతులను అన్ని రకాలుగా సహాయ సహకారాలు అధికారులు అందించాలని ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన అడివేశ్ అర్జీ సమర్పించుకున్నారు. 3.మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన లలితమ్మకు సంబంధించి సర్వే నంబర్ 476/బి2 నందు 1.05 ఎకరాల భూమి ఉండగా



రీసర్వేనంతరం ఆన్లైన్లో వేరే వారి పేరు చూపిస్తున్నది. దయతో విచారణ చేసి నా యొక్క పేరును ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి కే.వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,శ్రీనివాసరాజు, డిఎల్పిఓ తిమ్మక్క,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి,గ ృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి,ఆర్టీవో కార్యాలయపు పరిపాలన అధికారి రమాదేవి,ఉప తహశీల్దారు బాబు, పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్ రుద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కడుపు కోత..



**కోసిగి, సెప్టెంబర్ - 08 (పల్లెవెలుగు):** ఉచిత బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ (సిఐటియు) కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు కోసిగి మండల కన్వీనర్ రాముడు మాట్లాడుతూ ప్రభుత్వం శ్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వల్ల ప్రయాణికులనే నమ్ముకొని ఆటోలు నడుపుకుంటూ జీవనం చేస్తున్న లక్షలాది మంది ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా ఉందని ప్రయాణికులు లేక బాడుగలు తగ్గడం వల్ల కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని వారు అన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ కంతులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అదేవిధంగా వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని వాహనం మిత్ర పథకం ద్వారా సంవత్సరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్లు ఫిట్నెస్ సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్సులు టెస్టింగ్ చేసే ట్రాక్లను ప్రవేట్ సంస్థలకు అప్పజెప్పి ఆటోమేటిక్ సెన్సార్ టెస్టింగ్ ట్రాక్ సిస్టం ద్వారా వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్లు డ్రైవింగ్ లైసెన్స్ లు జారీ చేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆర్టిఏ కార్యాలయంలోనే ఈ సర్టిఫికెట్లు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని కోసిగి తాసిల్దార్ వేణుగోపాల్ కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరేష్ ఆటో యూనియన్ నాయకులు నెలకోసిగి ఆంజనేయులు కొండగిని నాగరాజు మురళి అమీర్ వెంకటేష్ రామాంజనేయులు బాబు ఉసేని రాముడు ఎంకప్ప ఎల్లప్ప రామక ృష? ఎల్లయ్య ఈరన్న నరసింహులు ఎల్లప్ప ఈరన్న శీను, వీరారెడ్డి రాము అయ్యన్న పాల్గొన్నారు.

## రాష్టానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొని వస్తున్నాం

### రాష్ట ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలి

### అభివృద్ధిని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు తప్పుడు వార్తలు రాయిస్తున్నారు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ కర్నూలు, సెప్టెంబర్ 8:- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్టానికి పరిశ్రమలు తీసుకొని వస్తున్నదని, పరిశ్రమ వర్గాలకు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్టాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని మంత్రి టి జి భరత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కర్నూలు నగరంలోని తనిష్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ వారు ఏర్పాటుచేసిన సులభతర వాణిజ్య కార్యక్రమం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) సమావేశంలో పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ...మన రాష్ట్రంలో గత15 నెలల్లో పరిశ్రమల వర్గాలలో ఒక ద ృఢమైన నమ్మకాన్ని తీసుకుని రాగలిగామని తెలిపారు. గతంలో పరిశ్రమల వర్గాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక వర్గాలకు స్వాతంత్రం వచ్చిన అనుభూతి ఉందని తెలిపారు.. 2018 సంవత్సరంలో దావోస్ లో అర్సలర్ మిట్టల్ కంపెనీ వారు ఒరిస్సా రాష్టానికి వెళ్లి పెట్టుబడులు పెడతామని చెప్పడం జరిగిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి చొరవ వల్ల మిట్టల్ కంపెనీ మన రాష్టానికి వస్తోందని, అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారి కే సాధ్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ బిజినెస్ జరుగుతూ ఉన్నదని, వాటి ఫలితాలు వస్తూ ఉన్నాయని మంత్రి తెలిపారు. 2018 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయరాజ్ ఇస్పాత్ కు భూమి పూజ చేసి, ఆ సమయంలో వారికి నీటి సౌకర్యం, మరికొన్ని ప్రోత్సాహకాలు కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వారికి నీటి సౌకర్యం కల్పించే చర్యలు, ప్రోత్సాహకాలు అందిస్తూ ఉన్నదని మంత్రి తెలిపారు. వచ్చే రెండు నెలలు దాదాపు రూ. 5 వేల నుండి 6 వేల కోట్లు ఇన్సెంటివ్స్ పరిశ్రమలకు క్లియర్ చేయబోతున్నాం అని, ఇదే కాకుండా భవిష్యత్తులో ఇంకా ఎక్కువ నమ్మకం కలిగించే విధంగా ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇన్సెంటివ్స్ రిలీజ్ అయ్యే లాగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలు నెలకొల్పడానికి సింగిల్ విండో పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.. పారిశ్రామికవేత్తలు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్ట్రంలో ఇస్తున్న సేవలు తెలియజేసి, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని, ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధి చెందేందుకు వీలుగా పరిశ్రమలు వచ్చేలా క ృషి చేయాలని మంత్రి టి జి భరత్ తెలియజేశారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం క ృషి చేస్తుంటే.. వైసీపీ




నాయకులు దీన్ని తట్టుకోలేకపోతున్నారని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా సాక్షి పత్రికలో పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులపై ఇష్టానుసారంగా వార్తలు రాస్తున్నారని చెప్పారు. 15 నెలల్లో 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్టానికి వచ్చాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్‌తోనే ఇది సాధ్యమైందన్నారు. గడిచిన ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేస్తున్నామన్నారు. మాటిచ్చిన విధంగా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కష్టపడుతున్నామన్నారు. ఇది జీరి?ంచుకోలేక వైసీపీ నేతలు ఇష్టమొచ్చినట్లు తమ పత్రికల్లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారన్నారు. ప్రజలందరికీ వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అలీప్ కంపెనీ ద్వారా ఎన్నో వేల మందికి ఉద్యోగాలుదక్కాయని .. ఇవేమీ పట్టించుకోకుండా పనికట్టుకొని వార్తలు రాయిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం కేటాయించి భూముల్లో ప్రతీది నిబంధనలకు అనుగుణంగానే జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర అభివ ృద్ధిని అడ్డుకోలేరన్నారు.

## విరాళాలు సేకరించిన సిపిఐ నాయకులు..



**కోసిగి, సెప్టెంబర్ - 08 (పల్లెవెలుగు):** మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ మెయిన్ రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజాసంఘాలు ఏఐఎస్ఎఫ్,రైతు సంఘం, ఏఐటియుసి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ నుండి ఉల్లిగడ్డల దొర మందుల షాపు వరకు షాప్ టు షాప్ విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండలం కార్యదర్శి ఎం. గోపాల్ ఏఐఎస్ఎఫ్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ రైతు సంఘం మండల అధ్యక్షుడు తాయన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యత గా రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, కోసం నిధులు మంజూరు చేశారు. కోసిగి మండలంలో రోడ్డు మరమ్మతుల కోసం మంజూరైన నిధులు ఎక్కడికి వెళ్లాయో తెలియదు గానీ, రోడ్లు మాత్రం గుంతలు గుంతలు గా మారిపోయింది అన్నారు. కోసిగి నుండి అదోని కి నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు ప్రజలు ప్రయాణాలు చేస్తున్నారు. అంబేద్కర్ సర్కిల్ ప్రధాన రోడ్డుపై చూస్తే పెద్ద పెద్ద గుంతల ఏర్పడ్డాయని రోడ్డుపై ఏర్పడిన గుంతలను దాటడానికి వెళ్లిన ప్రజలు, విద్యార్థులు, రైతులు వాహనదారులు గుంతల్లోకి పడి ప్రమాదాలు గురై హాస్పిటల్ పాలయ్యారు అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అంతేకాకుండా వర్షం వచ్చిన ప్రతిసారి ప్రయాణికులు గుంతలు దాటడానికి వెళ్లి ప్రాణాలు మీదకు వస్తున్న ఆర్అండ్ బి అధికారు లకు మాత్రం చీమ చిటుక్కుమన్నట్టు కూడా లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి, ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నర్సింలు, శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు లక్ష్మన్న, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు దేవేంద్ర, వీరేంద్ర , కృష?మూర్తి, మల్లికార్జున, మభాష్, వనూర్వాలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను వణికిస్తున్న జ్వరాలు..

### కుటుంబంలో ప్రతి ఒక్కరికీ జ్వరం..

### ఫాగింగ్, బ్లీచింగ్ స్ప్రే చేయకపోవడంతో దోమలు వృద్ధి..

**కోసిగి, సెప్టెంబర్ - 08 (పల్లెవెలుగు):** మండల పరిధిలోని అన్ని 24 గ్రామాల వైపు ప్రజా ప్రతినిధులు కానీ, వైద్యులు కానీ కన్నెత్తి చూడటం లేదు. అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని గ్రామాలు వైపు చూస్తే మరి ఎందుకు ప్రతి కుటుంబంలో ఒకరికి లేదా ఇద్దరికీ చొప్పున విష జ్వరాలు బాధ పడుతున్న వైద్యులకు కనిపించడం లేదా, మండలంలో ఏ పల్లెకు వెళ్లినా విష జ్వరాలతో యువకులు, వ ృద్ధులు మంచానపడ్డవారే కనిపిస్తారు. చాలా గ్రామాల్లో మురికి దిబ్బలు ఎక్కడ బడితే అక్కడ నిల్వ ఉండటంతో దోమలు వ ృద్ధి చెంది మలేరియా, డెంగీ, థైరాయిడ్ లాంటి ప్రాణాంతకమైన జ్వరాలు ప్రబలుతున్నాయి. గ్రామాలలో ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్న పెండ దిబ్బలను తొలగించి గ్రామానికి దూరంగా వేయాలి, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఫాగింగ్, బ్లీచింగ్ స్ప్రే చేయకపోవడంతో దోమలు వ ృద్ధి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. వైద్య సిబ్బంది మాత్రం గ్రామాల్లో విషజ్వరాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టకపోవడంతో జ్వరపీడితులు అధికమవుతున్నారు. వైద్యసిబ్బంది తూతూమంత్రంగా గ్రామాలకు వస్తున్నారు. కోసిగి మండల కేంద్రంలో ఉన్న ఏ రక్త పరీక్ష కేంద్రం చూసిన విష జ్వరాలు వచ్చిన వాళ్లతో కేంద్రాలు నిండిపోయాయి. ఆయా గ్రామాల్లో జ్వరాల బారిన పడిన వారికి కనీసం వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయడం



లేదు. మరి దీనికి వైద్యులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ చర్యలు చేపడతారా లేదా విష జ్వరాలు నుండి ఆరోగ్యం కాపాడుతారా లేదని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



## రైతులకు అందుబాటులో యూరియా

**పాణ్యం, సెప్టెంబర్ 8, పల్లె వెలుగు:** మండల వ్యాప్తంగా అవసరమైన యూరియా అందుబాటులో ఉన్నదని, మండల వ్యవసాయ అధికారి జయప్రకాశ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం నాడు వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆలమూరు,కొనిదేడు, నెరవాడ,కందికాయ పల్లె, గ్రామాలలో రైతులకు ఇబ్బంది లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని,రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెవెన్యూ,అగ్రికల్చర్ ఉద్యానవన శాఖ అధికారులు,పోలీసుల సమక్షంలో రైతులకు యూరియాను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.మరో రెండు రోజుల్లో మండలానికి మరికొంత మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంది అని వ్యవసాయ అధికారి తెలిపారు.అవసరం ఉన్న ప్రతి రైతుకు రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియా కచ్చితంగా అందజేస్తామని అన్నారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 128 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం. ఫిర్యాదులు పునరావృతం కాకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించండి. జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 08-09-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 128 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామానికి చెందిన ఎస్.చంద్రమ్మ తనకు జరిగిన అన్యాయాన్ని పి జి ఆర్ ఎస్ నందు జిల్లా ఎస్పీ కి విన్నవించుకునేందుకు రాగా నడవలేని పరిస్థితిలో ఉన్న చంద్రమ్మ పరిస్థితిని చూసి జిల్లా ఎస్పీ ఆమె వద్దకే వచ్చి సమస్యను క్షుణ?ంగా అడిగి తెలుసుకోని చట్ట పరిధిలో పరిష్కరిస్తానని ఆమెకు భరోసా కల్పించడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారులతో సెలోఫోన్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.



**ఫిర్యాదులలో కొన్ని....** 1).పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన యర్రసాని.నవీన్ అయిన నేను యర్రసాని.సాయిప్రసాద్ దగ్గర నుండి 90 సెంట్ల పొలమును తొమ్మిది లక్షల రూపాయలు పూర్తిగా చెల్లించి 2022 సంవత్సరంలో అగ్రిమెంట్ వ్రాయించుకోవడం జరిగింది. అప్పటినుండి రిజిస్ట్రేషన్ చేయించకుండా కాలయాపన చేస్తూ మేము సాగు చేస్తున్న పొలం నుండి దౌర్జన్యంగా గెంటివేయడం జరిగిందని మాకు న్యాయం చేయండని వేంపెంట గ్రామానికి చెందిన వై. నవీన్ తండ్రి అయిన వై.వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నాకు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి సంఘ తమిళ మరియు సుల్తాన్ ఖాన్ అనే వ్యక్తులు నా వద్ద ఆరు లక్షల రూపాయలు తీసుకొని జాబ్ ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నన్ను మోసం చేశారని, నాకు న్యాయం చేయండని సిరివెళ్ల గ్రామానికి చెందిన దక్క నడిపి చింతలన్న జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామానికి చెందిన షేక్ ఖాజా అనే వ్యక్తికి 3,30,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. మా పరిస్థితి బాగోలేక నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వమని అడిగితే దురాషేలాడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని ముసలిదానినైన నాకు సహాయం చేయండని అదే గ్రామానికి చెందిన ఎస్.చంద్రమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ పరిశీలించి త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని ఫిర్యాదుదారులకు భరోసా ఇచ్చారు.

# అయ్యో! ఏవో, ఏడీఏలకు జ్వరం వస్తూ ఉంది

### ఎరువుల పంపిణీలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఇబ్బందులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 8: నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ తో పాటు బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అనారోగ్యాలకు గురయ్యారు. గత ఐదు రోజుల నుండి ఇరువురికి జ్వరం వస్తూ ఉండటంతో సెలవులో ఉండిపోయారు. వీరికి తోడు జిల్లా అధికారి సైతం అనారోగ్యానికి గురై సెలవుల్లో ఉన్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఎరువుల పంపిణీ పై పర్యవేక్షణ లోపించింది. గ్రామాలలో ఉన్న ఏఈవోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎరువులను పంపిణీ చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నారు. కొన్ని గ్రామాలలో నీ నాయకులు ముందు మా వాళ్లకు యూరియా బస్తాలు ఎత్తాల్సిందే! నంటూ ఆర్డర్లు వేస్తున్నారు. ఈ విషయంలో కింది స్థాయి సిబ్బంది ఏమి చేయాలో పాలు పోక దిక్కులు చూస్తున్నారు. చేసేదేమీ లేక నాయకులు చెప్పినదే తడవుగా వారికి యూరియా బస్తాలను మంజూరు చేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే యూరియా బస్తాలు తీసుకెళ్లినప్పటికీ తమ వాళ్లకు ఏమాత్రం యూరియా బస్తాలు ఇవ్వలేదంటూ వ్యవసాయ శాఖ సిబ్బందిపై ఆరోపణలు చేయడం విచిత్రంగా ఉంది. ఈ విషయంపై వారు ఏమి చేయాలంటూ తలలు పట్టుకుంటున్నారు. సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకెళ్దామంటే అందరూ అనారోగ్యాల కారణంగా సెలవులు ఉండటం కారణంగా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ కిందిస్థాయి సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. సక్రమంగా ఎరువులను పంపిణీ చేస్తున్నప్పటికీ తమపై ఆరోపణలు రావడం పట్ల కింది సాయి సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగుంట్ల గ్రామంలో సక్రమంగా ఎరువులను పంపిణీ చేసినప్పటికీ అవినీతికి పాల్పడ్డామంటూ తనపై ఆ గ్రామ రైతులు ఆరోపణలు చేయడం బాధాకరమని ఆ గ్రామ వి ఏ ఏ విచారం వ్యక్తం చేశారు. ఎన్నో ఇబ్బందులకు గురవుతూ తమ గ్రామాలలో ఎరువులను పంపిణీ చేసే విషయంలో అన్ని రాజకీయ పార్టీల నుండి ఒత్తిడి లను ఎదుర్కొంటూ ఉన్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వ్యవసాయ శాఖ కు చెందిన వీఏ ఏలు మూకుమ్మడిగా సెలవులో వెళ్ళిపోవాలని చర్చించుకునే దిశగా ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది

## ఉత్తమ అవార్డు గ్రహీత టీచర్ తిరుపతిరెడ్డికి ఘనముగా సన్మానం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలం పరిధిలోని కానాల గ్రామంలో ఆదివారం రోజు జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత టీచర్ వి తిరుపతిరెడ్డి కి 2000-21 విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్క ృతం పండితులు సాంబశివరెడ్డి , తెలుగు కాశిరెడ్డి , వారిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అజీమ్, కూడాసుబ్బరాయుడు,రసూల్, నవీన్,సూర్య, మొదలగు విద్యార్థులు పాల్గొని,అదేవిధంగా వారి జూనియర్లు బి ఈ నాగేష్, పి నూర్,ఎం కలాం, పాల్గొని ఇటువంటి సమావేశం పెట్టినందుకు వారికి అభినందనలు తెలుపుతూ, పండితులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర స్కూల్ ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, స్కూల్ ఇన్చార్జ్,గ్రామ ప్రజలు,పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది..

## వేదమంత్రాలతో సంప్రోక్షణ పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మూసిన ఆలయ తలుపులు సోమవారం ఉదయం వేద పండితులు వేద మంత్రాలతో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి తలుపులు తెరిచారు. ఈ సందరరేగా ఆలయమంతా శుద్ధి కార్యక్రమం నిర్వహించి అనంతరం గరాలేయం వద్ద వేద పండితులు వేదమంత్రాలతో గణపతి పూజ, పుణ్యాహవాచనం సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకార్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం గ్రీవెన్స్ ను ఆశ్రయించిన పేద రైతు



కలసపాడు సెప్టెంబర్ 08: పల్లెవెలుగు మండలం, మామిళ్లపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 12లోని 2.24 ఎకరాల తన స్వంత వ్యవసాయ భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన పేద రైతు చంద్రమోహన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సదరు భూమిలో బక్కిరెడ్డి నారాయణరెడ్డి, బక్కిరెడ్డి భూపాల్ రెడ్డి, నారాయణరెడ్డి అనేవాళ్లు కలసపాడు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నా పొలంనుంచి రోడ్డు ఉందని నా ముందు వున్న పొలాలు వదిలేసి కేవలం నామీద వ్యక్తిగత కక్షతో నాపొలంలోనే రోడ్డు నిర్మాణం చేపట్టి నన్ను రకరకాల ఇబ్బందులు గురిచేస్తున్నారని, వ్యవసాయం చేసుకోనీయకుండా వున్నారని పేద రైతు చంద్రమోహన్ సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

## రైతులకు సకాలంలోయూరియా అందించాలి

బి.కోడూరు- సెప్టెంబర్ 8 పల్లె వెలుగు రాష్ట్రంలో యూరియా కొరత తీర్చా లని, ఎరువుల కేటాయింపులోరైతు సేవాకేంద్రాలు,ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధికధరలకువిక్రయించే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ సీపీఐ బి.కోడూరు మండల కార్య దర్శి యరబల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు.భారత కమ్యూని స్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలు పులోభాగంగాసోమవారంబి.కోడూరు మండల సమితి ఆధ్వర్యంలో బి.కోడూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వ హించారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల కొరత పర్యావసానం యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులుఅనేకఇబ్బందులుపడుతున్నారన్నారు.గతేడాది ఇదే సీజన్లో ఎటువంటియూరియాకొరతసమస్యరాలేదన్నారు.ఈసంవత్సరంమాత్రమే యూరియా సమస్య తీవ్రంగా ఉందన్నారు.రాష్ట్రప్రభుత్వంమాత్రం యూరియా నిలవలు ఉన్నాయని చెబుతున్నప్పటికీరైతులకుఅందంటంలేదు.కేంద్రనుంచివచ్చినయూరియాను 80 శాతం ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు తరలిస్తున్నారన్నారు.20 శాతం మాత్రమేరైతుసేవాకేంద్రాలకు మరియు ప్రాథమికవ్యవసాయసహకార పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారన్నారు.ఈ యూరియాను కూడా స్థానిక కూటమి నాయకులు అవసరానికిమించి తీసుకుపోతున్నార నేఆరోపణలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వవైఫల్యంకారణంగా ప్రవేట్ ఫెర్టిలైజర్ షాప్లవారు ఒకబస్తా యూరియా (45 కేజీలు) రూ266కు అమ్మాలసి ఉండగా బ్లాక్ మార్కెట్లో రూ? 300 నుంచి400వరకుఅమ్ము కుని సొమ్ము చేసుకుంటున్నారన్నా రు. పైగా యూరియా కావాలంటే అవసరంలేనిఎరువులనుకొనుగోలుచేయాలనిరైతులపైఒత్తిడితీసుకొస్తున్నారు.రాష్ట్రప్రభుత్వంచోద్యం చూస్తున్నది.సమీక్షలకుమాత్రమేపరిమిత మవుతున్నదన్నారువరి పంటకు కనీసంఖరీఫ్ సీజన్లోఎకరానికిరెండు బస్తాలు యూరియా అవసరం ఉంటుంది. కానీ ఒక బస్తా కూడా అందలేదు. పైగా ఈ సంవత్సరం సాగు విస్తరణ తగ్గిందన్నారు. అనంతరం తహశీల్దార్ కు వినతిప త్రాన్ని అందించారు. ఈకార్యక్రమం లో సీపీఐ సీనియర్ నాయకులు సనమాల చెన్నయ్య, ఆనంద్,సీపీఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## టెక్నికల్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ



పాణ్యం, సెప్టెంబర్ 8, పల్లె వెలుగు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ను టెక్నికల్ డైరెక్టర్ గురువయ్య అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ శాఖ మండలంలో పనితీరును మరియు లో వోల్టేజ్ సమస్యను అలాగే సోలార్ వంటి విషయాల గురించి ఏఈ మధుసూదన్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. లో వోల్టే సమస్యలు రాకుండా చూసుకోవాలని అలాగే ఇళ్లపై సోలార్ పలకలు నిర్మించుకునే అంశాన్ని ప్రజలకు వివరించాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు శీను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం.



మహానంది, పల్లె వెలుగు మహా నంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## గుర్తింపు లేని పాఠశాల మూసివేత




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలోని దన్నెదేవరపాడులో ఉన్న ప్రగతి విద్యా నికేతన్ పాఠశాలను మూసివేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. శామ్యూల్ పాల్ ఉత్తర్వులు జారీ చేశారు. సరైన గుర్తింపు లేకపోవడం, ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను అక్రమంగా కలిగి ఉండటం, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం కావడం వంటి కారణాలతో ఈ నిర?యం తీసుకున్నారు. **వివరాలు** ప్రగతి విద్యా నికేతన్‌కు 2024-2025 విద్యా సంవత్సరం వరకు తాత్కాలిక గుర్తింపు ఉంది. అయితే, పాఠశాల యాజమాన్యం ఆ తర్వాత గుర్తింపును పునరుద్ధరించుకోవడంలో విఫలమైంది. అంతేకాకుండా, కె. రవితేజ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను అక్రమంగా అమ్ముతోందని, కనీస సౌకర్యాలను కల్పించడంలో విఫలమైందని మండల్ విద్యాశాఖ అధికారినివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదిక ఆధారంగా, విద్యాశాఖ అధికారులు పాఠశాలకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీనిపై పాఠశాల కరస్పాండెంట్ ఇచ్చిన వివరణ సంత ృప్తికరంగా లేకపోవడంతో, పాఠశాలను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, విద్యార్థులకు ఎలాంటి విద్యా నష్టం లేకుండా సమీపంలోని గుర్తింపు పొందిన పాఠశాలలకు బదిలీ చేయాలని మండల్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అలాగే, పాఠశాల రికార్డులను స్వాధీనం చేసుకుని భద్రపరచాలని, ఈ విషయాన్ని మీడియాకు తెలియజేయాలని సూచించారు. ఈ ఆదేశాలను ఏడు రోజుల్లోగా పాటించి, నివేదికను సమర్పించాలని కూడా పేర్కొన్నారు.

## యూరియా కృత్రిమ కొరత స ృష్టిస్తే కఠిన చర్యలు.... వ్యవసాయ అధికారి సుమతి.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని గ్రామాలలో రసాయనిక ఎరువుల దుకాణం యజమానులు యూరియా కృత్రిమ కొరత సూచిస్తే కఠిన చర్యలు ఉంటాయని వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం మండలం లోని ఎరువులు పురుగు మందుల డీలర్స్ కి మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి జి. సుమతి మాట్లాడుతూ రుద్రవరం మండలం లో యూరియా అందుబాటులో ఉంచాలని తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే కంటినచర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. డీలర్స్ అందరు తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్ బిల్లు బుక్స్, తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు రాజు, ఫహీమాతబస్సుమ్ మరియు డీలర్స్ పాల్గొన్నారు

## అర్జీదారులు సంత ృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అర్జీదారులు సంత ృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు... సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 11, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, విద్యా శాఖ, డి ఆర్ డి ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు పి సుదర్శన్ కు ఘన సన్మానం.



రుద్రవరం. పల్లె వెలుగు : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికై ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా జిల్లా కలెక్టర్, మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అవార్డు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయుడు పి సుదర్శన్ కు సోమవారం ఘన సన్మానం లభించింది. వివిధ ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు, ఉపాధ్యాయులు స్థానిక మెయిన్ పాఠశాల నుంచి ఊరేగింపుగా తీసుకొని వచ్చి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వ ృత్తిలో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడమే కాకుండా క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పి ప్రజల చేత మన్ననలు పొందిన ఉత్తమ ఉపాధ్యాయుడు సుదర్శన్ ను సన్మానించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా సంఘంలో కీర్తి గడించేందుకు ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరరాఘవయ్య, జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఉపాధ్యాయులు భార్గవరామయ్య, పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు గ్రామంలో ప్రశాంతంగా దేవాలయ భూముల కౌలు వేలం పాటలు.....

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని పేరూరు గ్రామంలో దేవాలయం భూముల కౌలు వేలం పాటలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం గ్రామంలోని ఈశ్వర స్వామి, మరియు రామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలకు సంబంధించిన 75.68 ఎకరాల భూములకు 2025 .26 సంవత్సరానికి గాను దేవాలయ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో 6 లక్షల12 వేల రూపాయల ఆదాయం వచ్చింది. వేలం పాటలో ఎలాంటి గొడవలు జరగకుండా సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో రుద్రవరం ఎస్సై మహమ్మద్ రఫీ, ఏఎస్ఐ భూపాల్ రెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలం పాటలో గ్రామ పెద్దలు దేవాలయ సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి రైతులను పరామర్శించిన కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉల్లి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. ఉల్లికి మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ఆమె పేర్కొన్నారు. నంద్యాల డీసీసీ అధ్యక్షులు జె. లక్ష్మీ నరసింహ యాదవ్, కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి రైతులను పరామర్శించిన అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

**రైతుల సమస్యలు** రైతులు పండించిన పంట ధర, మార్కెట్‌లో లభించే ధరకు పొంతన లేకపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ. 80 వేల నుంచి రూ. 1.20 లక్షల వరకు పెట్టుబడి పెడుతున్నారని, కానీ క్వింటాలుకు కేవలం రూ. 600 మాత్రమే వస్తుందని రైతులు వాపోయారని ఆమె తెలిపారు. గత సంవత్సరం క్వింటాలు రూ. 4,000 నుంచి రూ. 5,000 వరకు అమ్ముడుపోయిందని, కానీ ఈసారి గిరాకీ లేక ఉల్లి కొనుగోలు కూడా కరువైందని రైతులు చెప్పారు.

**ప్రభుత్వానికి ప్రశ్నలు**

రైతులకు రూ. 1,200 మద్దతు ధర ఇస్తామని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారని, ఇప్పుడు కూడా డిఫరెంట్ అమౌంట్ ఇస్తామని అధికారులు చెబుతున్నారని, అయితే తమకు నమ్మకం లేదని రైతులు చెబుతున్నారని షర్మిల పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. రైతులు చింతించాల్సిన అవసరం లేదని, అవసరమైతే మార్క్‌ఫెడ్ సంస్థల ద్వారా కొనుగోలు చేస్తామని, విదేశాల నుంచి కూడా ఆర్డర్లు తీసుకువస్తామని చంద్రబాబు చెప్పిన మాటలను ఆమె గుర్తు చేశారు. అయితే వాటిని ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు.

**కాంగ్రెస్ డిమాండ్లు**

ఉల్లి రైతులకు ద ృష్టి పెట్టి వారికి డిఫరెంట్ అమౌంట్ వేయాలని, ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2,400 కల్పించాలని షర్మిల డిమాండ్ చేశారు. రైతుల ఖాతాలో క్వింటాలుకు రూ. 1,200 జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 98 ఫిర్యాదులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సోమవారం కర్నూలులోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్)కు మొత్తం 98 ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరగా పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదుల వివరాలు:** భూ వివాదాలు: క ృష?గిరి మండలం, కోటారు కొండ దగ్గర ఉన్న 11 ఎకరాల పొలాన్ని ఆక్రమించుకోవాలని పులిచెర్లకు చెందిన దాసరి మధు బెదిరింపులకు పాల్పడుతున్నారని మంత్రాలయం మండలం, చిలకలదొన గ్రామానికి చెందిన మహేష్ ఫిర్యాదు చేశారు. అలాగే, కోడుమూరు రోడ్డులో ఉన్న 18 సెంట్ల స్థలాన్ని మురళీమోహన్, కాంట్రాక్టర్ జాన్‌లు కబ్జా చేశారని షరాఫ్ బజార్‌కు చెందిన వెంకటనారాయణ ఫిర్యాదు చేశారు. గోనెగండ్ల మండలం, హెచ్. కైరవాడికి చెందిన భాస్కర్ రెడ్డి తన పొలానికి రస్తా ఇవ్వకుండా కుర్వ నరసింహులు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. **ఆర్థిక మోసాలు:** ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటన ద్వారా ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ. 12,600 మోసం చేశారని కర్నూలుకు చెందిన సుకన్య ఫిర్యాదు చేశారు. అలాగే, ఉద్యోగం లేదా లోన్ ఇప్పిస్తానని చెప్పి రూ. 1 లక్ష తీసుకుని మోసం చేశాడని అనంతపురంకు చెందిన జయచంద్రపై ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. పీఎం కిసాన్ పేరుతో వచ్చిన మెసేజ్ కారణంగా తన బ్యాంక్ ఖాతాల నుంచి రూ. 65,000 పోగొట్టుకున్నానని కల్లూరు మండలం, కర్నూలుకు చెందిన సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు.

**ఇతర సమస్యలు:** ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న తన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి నివాసం ఉంటున్నాడని, ఇంటిని ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆర్మీలో పనిచేసి రిటైర్ అయిన జయరామిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, సీఐలు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు కట్టుబడి ఉన్నారని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.

# ప్రతి రైతు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలన్న వ్యవసాయ అధికారి



**సి బెళగల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 8** సి బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మరియు మండల ఉద్యానవన శాఖ అధికారి మదన్మోహన్ గౌడ్ సోమవారం అన్ని గ్రామస్థాయి సిబ్బంది అయినటువంటి విఏఏ, విహెచ్ఏ మరియు ఎంపీఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నానో యూరియా మరియు నానో డీఏపి గురించి కచ్చితంగా రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులకు ఉపయోగించాలని తెలియజేశారు. అదేవిధంగా మండలంలో అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాల యందు యూరియా మరియు ప్రైవేటు డీలర్స్ నందు కూడా యూరియా అందుబాటులో ఉన్నది కావున రైతు సోదరులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి తెలిపారు. అదేవిధంగా ప్రతి రైతు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ పంట నమోదుచేసుకొని యెడల వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం కానీ ఇతరాత్రా పథకాలు రావని తెలియజేశారు.కావున ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు చేసుకోవడం ముఖ్యమని తెలిపారు.అదేవిధంగా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ కచ్చితంగా రైతులకు ఈ పంట నమోదు గురించి అవగాహన కల్పిస్తూ,ఉద్యానవన పంటలైన ఉల్లి మిరప మరియు ఇతర కూరగాయల పంటలు మరియు వ్యవసాయ పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా ఉల్లి పంటలు కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలన్నారు. వారి యొక్క పంటను ఆధారం చేసుకుని మార్కెట్లో మార్కెట్ ద్వారా ఉల్లి కొనుగోలు జరుగుతుందని తెలిపారు.కావున ప్రభుత్వం వారు కూడా కింటకు 1200 రూపాయలు చొప్పున ఉల్లిని కొనుగోలు చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏఈఓ మరియు ఆ గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**పీజీఆర్ఎస్‌కి అనూహ్య స్పందన.. 34 అర్జీలు స్వీకరణ**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజల నుండి 34 అర్జీలు రావడంతో, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఆర్.ఓ. జునైద్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..** 1. నగరంలో రాత్రి వేళల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల్లో మహిళా కార్మికుల భద్రత, రవాణా, కుటుంబ బాధ్యతల ద ృష్ట్యా మహిళా కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని, కార్మికులందరికీ పనిముట్లు అందించాలనీ జనవాహిని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాసులు కోరారు. 2. 45వ వార్డు ప్రేమ్‌నగర్‌లో సిసి రహదారి నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ బి. మాణిక్యమ్మ వినతి సమర్పించారు. 3. హొసన్న మందిరం నుండి మల్లారెడ్డి వెంచర్ వెళ్ళే మార్గంలో పిచ్చి మొక్కలను తొలగించి, బీటీ రోడ్డు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికుడు నారాయణస్వామి కోరారు. 4. సంతోష్‌నగర్ నేమ్‌బోర్డ్ వద్ద వాల్ ఫిట్టర్లను మరమ్మత్తు చేసి, రక్షణార్థం గ్రిల్ ఏర్పాటు చేయాలని సంతోష్‌నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి టి. రంగయ్య కోరారు. 5. బుధవారం పేట హిందూ స్మశాన వాటికలో ముళ్ళకంపలు తొలగించాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు రాజశేఖర్, మద్దిలేటి, పద్మావతి తదితరులు విన్నవించారు. 6. విజయలక్ష్మి నగర్, గీత ముఖర్జీ నగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని స్థానికులు రమేష్, ఇశ్రాయేలు, సుధాకర్, శ్రీనివాసులు కోరారు. 7. డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ధర్మరాజు, శ్రీనివాసులు కోరారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**ఎమ్మెల్యే బీవీకి కృతజ్ఞతలు**

**టిడిపి మండల కార్యదర్శిలు గా హలహర్వి యం ప్రభుదాసు**

**జగ్గాపురం నరసింహులు, వెంకటప్ప**



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 08** నందవరం టిడిపి మండల కార్యదర్శిలు గా హాలహర్వి యం ప్రభుదాసు, జగ్గాపురం నరసింహులు,పెద్దకొత్తిలి కే వెంకటప్ప లు ఎంపికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శిలు గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి కి రుణపడి ఉంటానని అలాగే క ృతజ్ఞతలు తెలిపారు.నాయకులు, కార్యకర్తలను కలుపుకొనిపోతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.మండలంలోని ఆయా గ్రామాల నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పురోగతి పనులు- ప్రజలకు కనబడాలి





**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టి.జి. భరత్**

**రహదారుల విస్తరణలో జాప్యం చేయొద్దు**

**పార్కుల అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టి సారించాలి**

**రహదారులపై గుంతలు తక్షణమే పూడ్చాలి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర అభివ ృద్ధి పనుల్లో ఏమాత్రం జాప్యం తగదని, ప్రజలకు ప్రత్యక్షంగా కనబడేలా ప్రగతి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ అతిథి గ ృహంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలసి మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా గత సమీక్షల్లో తీసుకున్న నిర?యాల అమలు పురోగతిపై విపులంగా చర్చించారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ, కిడ్స్ వరల్డ్ కూడలి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై మంత్రి అసంత ృప్తి వ్యక్తం చేశారు. వెంటనే బాధితులకు పరిహారం ప్రక్రియను వేగవంతం చేసి, రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వెండర్ జోన్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని, ముందుగా రెడ్ జోన్లలో ఆక్రమణలను నియంత్రించాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు బండ్ రహదారి నిర్మాణ పనులు నిలువరించకుండా కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో రహదారులపై గుర్తించిన 215 గుంతలను అత్యంత వేగంగా పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌క్యాప్, సిఎస్ఆర్ తదితర నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని,

ప్రతి ప్రాంతంలో ఒక పార్కును అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, మొండి బకాయిల విషయంలో ఎలాంటి ఉపేక్ష చూపొద్దని మంత్రి హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ వాజిద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయంలో నాణ్యతగా పరిష్కరిస్తామన్న తహసిల్దార్



**సి బెళగల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 8** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని ప్రతి దరఖాస్తును నిరీ?త సమయంలో నాణ్యతగా పరిష్కరి స్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు పోల్కల్ గ్రామంలోని దేవదాయ భూమి జాయింట్ ఎల్పిఎం తొలగించాలని అదే పోలకల్ గ్రామానికి సంబంధించి ఆన్లైన్ కొరకు ఒకటి ఆన్లైన్ సబ్ డివిజన్ కొరకు నాలుగు దరఖాస్తు వచ్చావని వీటిని నిరీ?త సమయంలో పరిష్కరిస్తామని తాసిల్దారు వెంకటలక్ష్మి తెలిపారు

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు అభినందనలు



**కర్నూలు సెప్టెంబర్ 08 పల్లె వెలుగు** కర్నూలు నగరపాలక సంస్థ యాజమాన్యంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఎస్. ఎ. పి క్యాంప్ నందు పనిచేస్తున్న శ్రీమతి %ఖ%. కవితా దేవి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు గారికి శ్రీ సర్వేపల్లి రాధాక ృష? ఎక్సెలెన్సీ అవార్డు గౌరవ సత్కారం లభించినందుకు %ఘూామీఖీ% కర్నూలు నగర శాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాం. ఉపాధ్యాయురాలు విద్యారంగంలో వివిధ పాఠశాలల్లో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దారు. రచనలోనూ, వ్యాఖ్యానంలోనూ, విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలకు తరిఫీదునిచ్చుటలోనూ,వివిధ సాంస్క ృతి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేందుకు ప్రోత్సహించుటలో ను కవితలు రాయడంలోనూ వారికి వారే సాటి. ఈ సందరాన్నే పురస్కరించుకొని ఉపాధ్యాయురాలికి %ఘూా మీఖీ% కర్నూలు నగర శాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో అవార్డులు పొంది ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంకట రెడ్డి గారికి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు నగర శాఖ అధ్యక్షులు శ్రీ %+. ఖ% శ్యాంసుందర్, ప్రధాన, కార్యదర్శి %ూ%..రాముడు,%ఖ%. రామచంద్రారెడ్డి %ఎ%.నిర్మల్ కుమార్, %ఎ%. ఉస్మాన్ భాష%ూ%. నీలమణి, %ఎ%.సుభద్రాదేవి తదితర కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు.





# ఏపీవో వసుధకు డాక్టరేట్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 8:** బండి ఆత్మకూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏపీఓగా పనిచేస్తున్న వి వసుధకు ద్రవిడియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. సోషియాలజీ విభాగంలో ఆచార్య జై జానకిరామయ్య గారి పర్యవేక్షణలో కడప జిల్లాలో పెండ్లిమర్రి, రామాపురం, టి సుండుపల్లి, గాలివీడు, మండలాలలో ఇందిరా క్రాంతి పథకం, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో పనిచేసిన పరిశోధనలకు డాక్టరేట్ వచ్చింది. వసుధకు డాక్టరేట్ రావడం పట్ల బంధుమిత్రులు శ్రేయోభిలాషులతోపాటు మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి గారూ! వేంపల్లె ను మరో తురకపాలెం చేయవద్దు.






## హవ్వ!పారిశుద్ధ్య సిబ్బంది భిక్షాటన చేయడమా! డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి

**వేంపల్లె. సెప్టెంబర్ 8 పల్లె వెలుగు** వేంపల్లి గ్రామపంచాయతీని మరో తురక పాలెం చేయవద్దని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వేంపల్లి గ్రామపంచాయతీ దుస్థితికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రధానమంత్రి గారు స్వఛభారత్ అని ,ముఖ్యమంత్రి గారు స్వచ్చంధ్రప్రదేశ్ ,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ,స్వరా?ంధ్రప్రదేశ్ ,వికసిత ఆంధ్రప్రదేశ్ అని పదేపదే చెప్తుంటారు కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు .రాష్ట్రం మురికి ఆంధ్రప్రదేశ్గా ,అనారోగ్యాంధ్రప్రదేశ్గా తయారైందని ఆయన అన్నారు. కడప జిల్లా, పులివెందుల అసెంబ్లీ నియోజవర్గం లోని,వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి అందుకు చక్కటి నిదర్శనం అని అన్నారు. వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ జనాభా దాదాపు 50 వేలు ఉంటుంది .గత ఆరు నెలలుగా రెగ్యులర్ ఈవో లేదు .వచ్చిన వారు నాలుగు రోజుల్లోనే సెలవు పెట్టి వెళ్ళిపోతున్నారు .గతంలో ముగ్గురు ఈవోలు అవినీతి ఆరోపణపై సస్పెండ్ అయ్యారు. అందువల్ల ఈవోలు రావాలంటే భయపడి పోతున్నారు. చాలా కాలంగా రెగ్యులర్ ఈవో లేనందు వల్ల పంచాయతీలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులు రాబట్టడం లేదు .దీనివలన గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేవు .అందువల్ల పారిశుధ్య సిబ్బందికి ,త్రాగునీటి సరఫరా సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. పారిశుద్ధ్య సిబ్బంది గత నాలుగు రోజులుగా సమ్మెలో ఉన్నారు . వారు కుటుంబాలు పోషించుకోలేక భిక్షాటన చేస్తున్నారు. పారిశుద్ధ్యనికి ఉపయోగించే ట్రాక్టర్లకు డీజిల్ పట్టేటందుకు పంచాయతీలో డబ్బులు లేవు .డీజిల్ పట్టేవారు డీజిల్ పట్టడం లేదు.మురుగునీటి కాలువలు చెత్త ప్లాస్టిక్ వస్తువులతో పూడిపోయాయి .మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. రోడ్లన్నీ చెత్తాచెదారం ,మురికి నీటితో నిండిపోయాయి. పందులు, కుక్కలు ,ఆవులు ,దోమలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారు. డెంగు ,మలేరియా, టైఫాయిడ్ తదితరు అంటువ్యాధులు ప్రబలుతున్నాయి .సంపద కేంద్రం నిరుపయోగంగా ఉంటూ దరిద్ర కేంద్రంగా దర్శనమిస్తోంది .వైకాపా హయాంలో ప్రారంభమైన భూగర్భ డ్రైనేజీ ,రోడ్ల విస్తరణ కార్యక్రమాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి .అయ్యవారిని చేయబోతే కోతిగా తయారైనట్లుంది పరిస్థితి .ప్రజలు భూలోకంలో యమలోకం చూస్తున్నారు. ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి ,స్థానిక కూటమి నాయకులు, కలెక్టర్ ,డిపిఓ ఏమాత్రం సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉంది కూటమి ప్రభుత్వం వాలకం.పరిస్థితి ఇలాగే కొనసాగితే వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ అనతి కాలంలోనే మరొక తురకపాలెం కాక తప్పదు అని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి లు హెచ్చరించారు. క్రింద పేర్కొన్న అంశాలపై వెంటనే ప్రభుత్వం ద ృష్టి కేంద్రీకరించాలని తులసి రెడ్డి ,ధ్రువ కుమార్ రెడ్డి లువిజ్ఞప్తి చేశారు. 1. వెంటనే సమర్థుడైన రెగ్యులర్ ఈవో నియమించాలి. 2. పారిశుద్ధ్య సిబ్బందికి ,నీటి సరఫరా సిబ్బందికి వేతన బకాయిలు వెంటనే చెల్లించి ,నెలనెలా జీతాలు సకాలంలో చెల్లించాలి. 3. సంపద కేంద్రాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి. 4. అర్ధాంతరంగా మధ్యలో నిలిచిపోయిన భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి. 5. అర్ధాంతరంగా మధ్యలో నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలి ,కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు ,రామక ృష? , చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి ,వేముల మండల శాఖ అధ్యక్షులు వెంకటేశు ,అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు ,బద్రీనాథ్ ,వేమయ్య ,రవి ,వినయ్, రాఘవయ్య, బండారు వెంకటేశు, తోపురెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బ్యాంకు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ సాయి, చెన్నకేశవ, ఆదిల్, శివ, వెంకయ్య, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు.

### గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలి. - హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.

**ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి.**



**మహానంది, పల్లె వెలుగు** మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో ప్రశాంతంగా జీవనం సాగించాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి సూచించారు. సోమవారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలో గ్రామస్తుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్ల పై కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలు సీజ్ చేస్తామని, యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు, జైలు శిక్ష పడుతుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని, లేదంటే తమ ద ృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్ఐ వెంట మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు మండలంలో ఎరువుల దుకాణాలు తనిఖీ “

**- కోసిగి సిఐ. మంజునాథ్, పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి మరియు ఏవో సుచరిత ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ...**

**- రైతులకు యురియా కొరత స ృష్టిస్తే దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తప్పవు...**





**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 08 :-** పోలీస్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండలం లోని ఎరువుల దుకాణాలను కోసిగి సి.ఐ మంజునాథ్, పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి మరియు పెద్దకడబూరు మండలం వ్యవసాయ అధికారిని సుచరిత ఆకస్మిక తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఎరువుల దుకాణాలలోని యూరియా స్టాకు మరియు సేల్స్ వివరాలను తనిఖీ చేసి, ప్రస్తుతం యూరియా కొరత వున్నందున ఎరువుల దుకాణదారులు యురియా ను ఎక్కువ ధరకు అమ్మిన, రైతులకు క ృత్రిమ కొరతను స ృష్టించిన, వ్యవసాయేతరులకు యురియా బస్తాలు అమ్మిన మరియు ఇతర రాష్ట్రాలకు బస్తాలు తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. యురియా బస్తాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని దుకాణాదారులకు వారు హెచ్చరించడమైనది... మండలంలోని ఏ గ్రామంలో కూడా ఎరువుల మందులను కొరత లేకుండా రైతులకు ప్రభుత్వం ధరలకు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించిన షాపు యజమానులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తనిఖీ అధికారులు వెల్లడించారు...కార్యక్రమంలో భాగంగా పెద్దకడుబూరులోని జగన్ ఫర్టిలైజర్స్ మరియు శ్రీ గంగా భవాని ఫర్టీలైజర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసారు...

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనది

### ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాలలో అభ్యంతరాలు తెలపాలి :జిల్లా కలెక్టర్




**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనదని ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 జడ్పిటిసి, 109 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా 580 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

**జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్లు** పురుషులు 1,47,388 మంది,మహిళలు1,54,744 మంది,ఇతరులు15 మంది,మొత్తం 3,02,147 మంది ఓటర్లున్నారని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా ఉండాలని తెలిపారు.ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వాటిని పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 6వ తేదీ నుండి 8 వ తేదీలలోపు లిఖితపూర్వకంగా ఎంపిడివోలకు అందచేయాలని సూచించారు.అందిన అభ్యంతరాలను 9వ తేదీన పరిష్కరించి, తుది ఓటరు మరియు పోలింగ్ కేంద్రాల జాభితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టం చేశారు.600 మంది ఓటర్లును ప్రామాణికంగా తీసుకుని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ, ఇంఛార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాల్లో రద్ది తగ్గించేందుకు ఈ-పాస్ యంత్రాలు పంపిణీ :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులకు ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి సౌకర్యవంతమైన విధంగా పంపిణీ చేయడానికి అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ,సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేయనున్న 16 ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈ-పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.రైతులు సమయానికి ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామ పేర్కొన్నారు.రైతులు రద్దీ తగ్గించేందుకు అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడ తాయని ఆయన తెలిపారు. రైతు అవసరాలు తీర్చడం మన అందరి బాధ్యతని, ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో స్వర్ణ పథకం సాధించిన తొలి మహిళ రికార్డ్

### సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన చికిత



**హైదరాబాద్ సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర? పతకం సాధించిన తొలి మహిళగా రికార్డు స ృష్టించిన చికిత తానిపర్తి వచ్చే ఒలింపిక్స్‌లో పోటీ పడేలా ప్రభుత్వ తరఫున పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు.కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర? పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌తో పాటు చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకం సాధించిన చికితను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఒలంపిక్స్ లక్ష్యంగా సాధన చేయాలని, అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు అందిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టి. భానుప్రసాద్,ఎమ్మెల్యే విజయ రమణా రావు,తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనారెడ్డి ఇతర ప్రతినిధులు ఉన్నారు.బి



## నరసాపురం ప్రభుత్వ ఎయిడెడ్ బిజిబిఎస్ కళాశాల సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్

సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ను కలిసి నరసాపురం ప్రభుత్వ ఎయిడెడ్ బిజిబిఎస్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల కరస్పాండెంట్ పలు అక్రమాలకు పాల్పడుతున్నారని పిజిఆర్ఎస్ లో ఫిర్యాదును అందజేశారు. ఈ విషయమై గత ఆరు నెలలుగా ఆధారాలతో సహా పోరాడుతున్న సరైన చర్యలు ఇంతవరకు లేవని, తమరు ఎలాగైనా మాకు న్యాయం చేయాలని వారు కలెక్టర్ ను కోరడం జరిగింది. వారి వద్ద ఉన్న ఆధారాలన్నింటిని కలెక్టర్ కు అందజేశారు. కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై కళాశాల విద్య రాష్ట్ర కమిషనర్, రాజమండ్రి ఆర్జెడి కార్యాలయాల ద్వారా ఎంక్వయిరీ నిర్వహణకు విన్నవించడం జరిగింది. ఈ కళాశాల ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలగా 1934లో హెచ్.ఎస్.పి.వి.సి సంఘం ద్వారా స్థాపించడం జరిగిందని, ఎంతోమంది దాతలు కళాశాలకు భూములను కూడా రాసి ఇచ్చారని తెలిపారు. ఇంత ఉన్నతమైన కళాశాలను ఒక వ్యక్తి స్వార్థం కోసం నిర్వీర్యం చేస్తున్నారని, కళాశాల పద్దులు కూడా ఆడిట్ జరగటం లేదని, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రాకుండా అడ్డుకుంటున్నారని, కళాశాలకు దాతలు ఇచ్చిన భూమిని కూడా అమ్మడం జరిగిందని, ఇలా పలు ఆరోపణలు జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ పూర్వపరాలను పరిశీలించి సరైన చర్యకు ఆదేశించడం జరుగుతుందని తెలిపారు..

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామంలో సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న 150 బస్తాల రేషన్ బియ్యాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి శేఖర రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రవి బాబు స్వాధీనం చేసుకున్నారు. %ూా39ు%5048 మినీ లారీ వాహనంలో ప్రకాశం జిల్లా గిద్దలూరు కు తరలిస్తున్నారని సమాచారం మేరకు రేషన్ బియ్యాన్ని పట్టుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మినీ లారీ వాహనాన్ని, ఇద్దరు వ్యక్తులను నంద్యాలకి తరలిస్తున్నట్లు సమాచారం.

## నేడు “అన్నదాత పోరు” కార్యమానికి వైసీపీ పిలుపు

**- యూరియ కొరత, రైతుల కష్టాలు పట్టించుకోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నిరసన కార్యక్రమం...**

**- పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వైసీపీ డిమాండ్...**

**- ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర రైతులతో వైఎస్ఆర్సిపి ధర్నా...**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 08 :-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పిలుపు మేరకు ఈరోజు మంగళవారం ఉదయం 9గంటలకు అన్నదాతకు మద్దతుగా “అన్నదాత పోరు” అను ధర్నా కార్యక్రమంను ఆదోనిలోని వైసీపీ పార్టీ కార్యాలయం దగ్గర వై. సాయిప్రసాద్ రెడ్డి ఇంటి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు రైతన్నల ఊరేగింపుతో ధర్నా కార్యక్రమం ఉంటుందని పెద్దకడుబూరు వైసీపీ మండల అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మండల ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతన్నలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు ప్రజలందరు స్వఛరేదంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి కోరారు...

## ఆలయ అభివృద్ధికి నవగ్రహ ప్రతిష్టాపనకు నగదు అందజేత



**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం చంద్ర గ్రహణ అనంతరం సోమవారం ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ సంప్రోక్షణ అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా రానున్న కార్తీకమాసం లో గణపతి నవగ్రహ శివలింగ ప్రతిష్ట మహోత్సవం జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం గణపురం మండల కేంద్రానికి చెందిన తిప్పని అరుణాదేవి క ృష?మూర్తి దంపతులు ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా గణపతి విగ్రహం కొరకు 25.000 ?వేల రూపాయలను అదేవిధంగా వరంగల్ వాస్తవ్యులు బానకారి ఊర్మిళ. రమేష్ చారి దంపతులు ప్రతిష్టాపనలో భాగంగా ఆలయ అభివ ృద్ధికి 10.000? రూపాయలు ను ఆలయ అధ్యక్షులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్ గౌడ్,బటిక స్వామి,దైవాల భద్రయ్య,పాండవుల భద్రయ్య,బూర రాజగోపాల్,మాదాసు అర్జున్,మాదాసు మొగిలి,ఉయ్యాల బిక్షపతి తదితర భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయాలు శుద్ధి

**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని ధర్మారావుపేటలో ఆదివారం చంద్రగ్రహణం కారణగా ఆలయాల మూసిన సందర్భంగా తిరిగి సోమవారం శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయాలు శుద్ధి కార్యక్రమం దేవత మూర్తులను గ్రామ దేవతలకు పవిత్ర గంగా నది జలలతో స్నానాలు జరిపించారు.అర్చకులు రాజేందర్ సంప్రోక్షణ చేసి దూప దీప నైవేద్యలతో యధావిధిగా పూజ కార్యక్రమాలు పునః ప్రారంభం చేశారని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలొ సమితి సభ్యులు వాల నర్సింగరావు,దూలం శంకర్,ఆకుల దామోదర్,బెతి రవీందర్ రెడ్డి,గందే ప్రకాష్,సింగం రాజవిరు,ఎల్లంకి శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



## మేడారం అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తి అయ్యేలా ప్రణాళికలు రూపొందించాలి :సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** మేడారం అభివ ృద్ధికి సంబంధించిన పనులు వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మేడారం, బాసర ఆలయాల అభివ ృద్ధిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.ఈ సందర్భంగా మేడారం,బాసర ఆలయాల అభివ ృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు వివరించగా,మేడారం సమ్మక్క,సారలమ్మ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివ ృద్ధి చేయాలని సూచించారు. మేడారం అభివ ృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి వంద రోజుల్లో అభివ ృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని అన్నారు.ప్రపంచంలో అతిపెద్ద గిరిజన పండుగకు సంబంధించి నిర్మాణాలు పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో చారిత్రాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు అన్నీ సక్రమంగా ఉండాలని చెప్పారు.భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాల వారిగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని చెప్పారు.దీనితో పాటు బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివ ృద్ధికి సంబంధించిన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివ ృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ,ధనసరి అనసూయ సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 55వ భద్రతా పక్షోత్సవాల విజయ వేడుక భద్రతా ఉద్యోగులందరికీ అభినందనలు






**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** సోమవారం కేటీకే 5ఇంక్లైన్ గని మరియు జివిటిసి యందు నిర్వహించిన కార్యక్రమంలో 55 వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు సందర్భంగా నిర్వహించిన పోటీలలో సింగరేణి వ్యాప్తంగా గ్రూప్ -2 అండర్ గ్రౌండ్ మైన్స్ లో థ్రస్ట్ ఏరియా విభాగంలో ప్రథమ బహుమతి మరియు శ్యాండ్ స్థావింగ్ ఆపరేషన్స్ విభాగంలో మూడోవ బహుమతి మరియు ఓవరాల్ గా లో ప్రథమ బహుమతి సాధించినందుకు గాను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కేటీకే 5 ఇంక్లైన్ మరియు జివిటిసి ఉద్యోగులను అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిఎం మాట్లాడుతూ..సేఫ్టీ లో బహుమతులు గెల్చుకోవడం చాలా అభినందనీయమని,ఈఅవార్డు సాధించినందుకు, మరియు మీ అందరితో మాట్లాడే అవకాశం కలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని, భద్రతా పట్ల మనం ప్రతి ఒక్కరూ తీసుకుంటున్న కట్టు దిట్టమైన చర్యలు మన సంస్థకు,ఉద్యోగులకు, మన కుటుంబానికి చాలా అవసరమని.భద్రతా ఏ ఒక్క వ్యక్తి లేదా విభాగానికి చెందినది కాదని మొత్తం మన భవిష్యత్తుకు సంబంధించినదని,మన జీవితాలు, పనితనం, ప్రగతి భద్రతపై ఆధారపడి ఉంటాయన్నారు. గత సంవత్సరాల్లో మనం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని, అధిక క ృషితో భద్రతా ప్రమాణాలు నిలబెట్టుకున్నాం.ఈ 55వ భద్రతా పక్షోత్సవాల విజయ వేడుక సందర్భంగా, భద్రతా అంశాలలో అగ్రగామిగా నిలిచిన ఉద్యోగులందరికీ అభినందనలు.మీరు చూపిస్తున్న భద్రతతో సాధించిన ఉత్పత్తిని, జాగ్రత్తలు, మరియు బాధ్యతలతోనే సంస్థ ప్రగతి సాధిస్తోంది. మీ ఈ క ృషిని వచ్చే సంవత్సరం కూడా ఇలాగే కొనసాగించాలని ఆశిస్తున్నాను.మన సంస్థలో భద్రతా మరింత మెరుగుపర్చుకోడానికి అన్ని డిపార్ట్మెంట్ లతో కలిసి పనిచేయడం, ఉత్సాహంగా ముందుకు సాగడం అవసరం. ప్రతి ఒక్క ఉద్యోగి భద్రతకు సంబంధించిన విధానాల్లో చురుకైన పాత్ర పోషిస్తారని నమ్మకం నాకు ఉంది.ఇవి కాకుండా, భద్రతా పక్ష వేడుకలో బహుమతులు అందుకున్న ప్రతి ఉద్యోగి కి నా హ ృదయపూర్వక అభినందనలు. మీరు చూపించిన శ్రమ, నిబద్ధత, చైతన్యం సంస్థకు మార్గదర్శకాలు అవుతాయని ఆశిస్తున్నాను.భద్రతా పక్షం కార్యక్రమాలు మనందరికి గుర్తు చేస్తున్నాయి- భద్రతా ప్రమాణాలు పాటించడం మనకు, మన కుటుంబానికి, మరియు సంస్థకు ఇది ఒక శ్రేయస్కర మార్గం. అందరం కలసి జాగ్రత్తగా, బాధ్యతగా, మరియు శ్రద్ధగా ముందుకు సాగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమలలో ఏరియా ఎస్.కవీంద్ర కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గని మేనేజర్ అనుగ్రహ్ నారాయణ్ , గ్రూప్ ఇంజనీర్ సారంగపాణి ,సి ఎం ఓ ఏ ఐ ప్రతినిధి కల్తీ రమేశ్ , గని సంక్షేమ అధికారి, సందీప్ ,సేఫ్టీ ఆఫీసర్ చంద్ర శేకర్ ,మేనేజర్ రామన్ వి పాఠక్,ఏడ్జి.మేనేజర్,మహేశ్ కుమార్,ఆంజనేయులు(ఎం.ఓ.ఏ) ఇన్స్పెక్టర్స్ రమేశ్,రవి ,దేవేందర్ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ,దోర్నాల తిరుపతి , ఐ ఎన్ టి యు సి, ఫిట్ సెక్రటరీ చుంచు గట్టు రాజు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## “ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం” జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ప్రజల నుండి మొత్తం 15 వినతిపత్రాలను స్వీకరించారు.ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని.ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామని.పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

## ఆది కర్మయోగి అభియాన్ మిషన్ అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలి :జిల్లా కలెక్టర్




**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో కాటారం, పలిమెల, మహా ముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో డిస్టిక్ ప్రాసెస్ ల్యాబ్ గా ఎంపిక చేసిన సిబ్బందికి కార్యక్రమ అమలుపై 15 అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివ ృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది ఆదికర్మ యోగి మిషన్ పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఏదేని సమస్య వస్తే ఇది నా శాఖకు సంబంధించినది కాదన్న ధోరణిలో వ్యవహరించొద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఒక శాఖ ద ృష్టికి వచ్చినట్లయితే ఆ శాఖ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చిన ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటమే మన ముందున్నటువంటి ప్రధాన కర్తవ్యమనిఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో సమగ్ర కార్యాచరణ తయారుచేసి అన్ని గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల అమలు ద్వారా గ్రామస్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ బాలక్రిష?, డీఈఓ రాజేందర్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కోసం బ్యాలెట్ ఓటులో పాల్గొనండి

## సిఐటియు నాయకత్వం పిలుపు

**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి మైన్స్ లో మీటింగ్ జరిగాయి. ప్రధానంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని సెప్టెంబర్ 11 12 తేదీలలో బ్యాలెట్ ఓటింగ్ లో కార్మికులందరూ పాల్గొని సొంతింటి కల కోసం ఓట్లు వేయాలని ఈ క్యాంపెయిన్ జరిగింది. ఉదయం సిఐటియు ఆఫీసులో ప్రెస్ మీట్ జరిగింది.కేటీకే వన్ ఇంక్లైన్లో గేట్ మీటింగ్ కూడా జరిగింది. ఈ మీటింగ్ కు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అలాగే సింగరేణి కాలరీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ కంపేటి రాజయ్య , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, దేవేందర్, శేఖర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ 40,000 మంది సింగరేణి కార్మికుల యొక్క శ్రమ ఫలితంగా వేలకోట్ల రూపాయల లాభాల్లో ఈరోజు సంస్థ ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్లు డివిడెంట్ రూపంలో సింగరేణి చెల్లిస్తూ ఉన్నది. ఇంత శ్రమ చేస్తున్న సింగరేణి కార్మికులకు మాత్రం సొంత ఇల్లు లేకుండా అనేక రకాల ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది అన్నారు. మొత్తం సింగరేణి వ్యాప్తంగా 18 వేల కోటర్సు పడవుబడి ఉన్నాయి అలాగే 32వేల క్వార్టర్స్ రిపేర్లతో శిథిలావస్థకు చేరుకొని ఉన్నాయి.ఇవే కాకుండా 1360 ఎకరాల భూమి సింగరేణి అందుబాటులో ఉంది ఈ ల్యాండ్స్ లో ఈ క్వార్టర్స్ లో కార్మికులకు సొంత ఇల్లు 250 గజాల స్థలం కేటాయించి 25 లక్షల రుణం ఇచ్చేందుకు సింగరేణి ముందుకు రావాలని డిమాండ్ చేశారు అలాగే ఇన్కమ్ టాక్స్ ని కార్మికులకు తిరిగి చెల్లించాలని కోరారు, వీటితో పాటు లాభాల వాటా వెంటనే డిక్లేర్ చేసి కార్మికులకు 35% లాభాల వాటా చెల్లించాలని కోరారు. ఇవే కాకుండా సుమారు 20 డిమాండ్ల పైన ఈ నెల 11, 12 తేదీల్లో బ్యాలెట్ ఓటింగ్ తో పాటు సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సింగరేణి ప్రాంతంలో జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కార్మికులందరూ సంఘాలకు అతీతంగా పాల్గొనాలని వారు కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వము సింగరేణి సంస్థ మనుగడని ప్రశ్నార్థకం చేస్తా ఉన్నదని అన్నారు. కొత్త బావులు కేటాయించకుండా కొత్త వాళ్లకు ఉద్యోగాలు లేకుండా రాబోయే కాలంలో సింగరేణి సంస్థ మనుగడని ప్రశ్నార్థకం చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 వేల కోట్ల రూపాయలు సింగరేణికి చెల్లించవలసి ఉంటే అవి చెల్లించకుండా సింగరేణి నష్టాలపాలు చేస్తున్నదని అన్నారు. పైగా సింగరేణి యొక్క సొమ్ముతో అనేక రకాలుగా వాడుకుంటున్నారని కూడా విమర్శించారు. దీంతోపాటు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు అనేకమంది సింగరేణి ఆస్తులను అన్యాక్రాంతం చేసుకుంటున్నారు. ఆక్రమించుకుంటున్నారని అన్నారు.సింగరేణిలో అవినీతిని నిర్మూలించాలి పారదర్శకతను పెంచాలి అని డిమాండ్ చేశారు.ముఖ్యంగా సింగరేణి సంస్థ కార్మికులకు ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కోసం క్వార్టర్ కేటాయించాలి లేదా 250 గజాల స్థలం ఇచ్చేదాకా ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా సిఐటియు నాయకత్వం డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11 12 తేదీల్లో మాత్రం ప్రతీ కార్మికుడు సొంత ఇల్లు కావాల లేక కంపెనీ కోటర్ కావాలనేటువంటి బ్యాలెట్ లో సొంత ఇల్లు కావాలని ఒక టిక పెట్టి ఓటు వేయాలని సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.




## స్వస్థ నారిబిసశక్త పరివార్ అభియాన్ నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** మహిళలు,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టిన స్వస్థ నారి %--% సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ పథకంపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అభియాన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి,మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలను అందించనున్నారని తెలిపారు.మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, బలోపేతం చేయడం కుటుంబాల ప్రగతికి అత్యంత ముఖ్యమని అన్నారు.ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన “స్వస్థ నారి %--% సశక్త పరివార్ అభియాన్” పేరుతో ఆరోగ్య కార్యక్రమాలను సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారని,గాంధీ జయంతిన ఈ కార్యక్రమం ముగియనుందని వివరించారు.మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ మాసంతో సమన్వయం చేస్తూ ఈ అభియాన్‌ను దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నారని తెలిపారు.జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్ లోని ఇండోర్ నగరంలో ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు.మహిళలకు రక్తపోటు, మధుమేహం నోటి, రొమ్ము, గరాశయ ముఖం క్యాన్సర్ స్క్రీనింగ్ ఉంటుందని అలాగే రక్తహీనత పరీక్షలు, యువతులకు, మహిళలకు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్యూబర్కులోసిస్,సికిల్ సెల్ వ్యాధి పరీక్షలతో పాటు నిపుణులైన వైద్యుల సేవలు.మొదలైనవి అందంచడం జరుగుతుందని తెలిపారు.తల్లి బిడ్డ సంరక్షణ, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, కౌన్సిలింగ్, ఎంసిపి కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అలాగే పిల్లలకు అవసరమైన టీకాలు అందజేయడం కూడా జరుగుతుందని తెలిపారు.మాసిక ధర్మ పరిశుభ్రత, పోషకాహారంపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయ సంఘాలు, స్థానిక సంస్థల ద్వారా విస్త ృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిఆర్డీఓ బాల క ృష? ఆర్డిఓ రవి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 8, పల్లె వెలుగు** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉంద్రాల ఎల్లయ్య తన దరఖాస్తులో జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి. సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని, నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని, తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని, ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి.







## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 8, పల్లె వెలుగు** విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చని, ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు. తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అధునాతన సాంకేతికత వైపుగా విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో 30 నుండి 35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఒక పూర్తి తరాన్ని చూస్తారని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో వ్యవహరించి వారి భవిష్యత్తుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు నేర్చుకునే విద్య సక్రమంగా ఉన్నట్లయితే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారి ఎదుగుదలతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని, బడిబాట కార్యక్రమం నిర్వహించడం ద్వారా బడి మానివేసిన పిల్లలు, బడి బయటి పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముఖ గుర్తింపుతో హాజరు తీసుకోవడంతో ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థుల హాజరు సక్రమంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా బందు పార్టీ నాయకుడి ఆగడాలు అరికట్టే నాధుడే లేడా అంటూ పేద మహిళ కుటుంబం ఆవేదన.

**మా కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రజాబంధు పార్టీ నాయకుడు పల్లె నాగరాజు పై చర్యలు తీసుకోవాలి.**

**నిలువు నీడ లేకుండా తాటిపారాల కింద జీవన కొనసాగిస్తున్న నిరుపేద మహిళ కుటుంబం.**

**ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా స్థలంలో కొన్ని సంవత్సరాలుగా జీవనం.**

**కూలి పనికి వెళ్శితే.. ప్రజా బంద్ పార్టీ నాయకుడు పల్లె నాగరాజు స్థలాన్ని కబ్జాకు పాల్పడ్డాడు అంటూ మహిళా ఆరోపణ.**

**ఆ స్థలం ఆ మహిళదే నంటూ అధికారులు నిర్ధారణ.. ఆగని నాయకుని వేధింపులు బెదిరింపులు.**

**తనకు మద్దతుగా నిలిచిన వారిపై తప్పుడు ఆరోపణ లు చేస్తూ కరపత్రాల పంపిణీ.**

**ప్రజాబంధు పార్టీ నాయకుడు మరికొందరు వల్లే కూమారుడు మానసిక క్షోభ కు గురై తీవ్ర అనారోగ్యంతో మృతి. మహిళా ఆవేదన.**

**నందికొట్కూరు సెప్టెంబర్ 8( పల్లె వెలుగు)** తమ ఇంటి స్థలాన్ని కబ్జా చేయాలన్న కుట్రతో నందికొట్కూరుకు చెందిన పల్లె నాగరాజు ప్రజా బంధు పార్టీ నాయకుడు భయభ్రాంతుల గురిచేస్తూ ప్రశాంతమైన జీవనం లేకుండా వేధింపులకు పాల్పడుతున్నారని సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో ప్లాట్ నెంబర్ 832 ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాస్థలంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన దళిత మహిళ శెట్టి జయమ్మ భర్త నాగన్న తన నివాసము ముందు నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుటుంబంపై ప్రజా బంధు పార్టీ నాయకుడు పల్లె నాగరాజు మరియు మరికొందరు వేధింపులకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. గతంలో తమకు ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా స్థలంలో తనకు కలిగిన నలుగురు కుమారులు మరియు వారి పిల్లలతో సుమారుగా 15 మంది తో ఆర్థిక స్థోమత బేస్ మట్టం పై తాటిపారాలు కప్పుకొని జీవనం కొనసాగిస్తున్నామని, ఇంత దుర్భరమైన జీవితం గడుపుతున్న జాలి దయా కనికరం ఏమీ లేకుండా తమపై వేధింపులు కొనసాగడంతో నరకం చూస్తున్నామని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. స్థలం విషయంలో రెవెన్యూ అధికారుల దృష్టిలో ఈ సమస్య కు పరిష్కారం జరిగిందని, న్యాయబద్ధంగా ప్రభుత్వం పరంగా శెట్టి సుజాత భర్త నాగన్నకే ఈ స్థలం కేటాయించబడిందని అధికారులు నిర్ధారించిన, ప్రజాబంధు పార్టీ నాయకుడని చెప్పుకుంటున్న పల్లె నాగరాజు వేధింపులు ఆగడాలు ఆగడం లేదు అంటూ, ప్రశాంతమైన జీవితం లేదు అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. నా స్థలం విషయంలో కబ్జాకు



పాల్పడిన పల్లె నాగరాజు మరియు అతనికి వెంట ఉన్న కొందరు భయభ్రాంతులకు గురి చేస్తూ స్థలం వదిలిపెట్టి వెళ్ళాలని ఇబ్బందులకు గురి చేయడం వల్లే తన పెద్ద కుమారుడు ఎప్పుడు మానసికంగా కృంగిపోయే వాడని దాంతో అనారోగ్య పాలయ్యాడని వాపోయారు. చివరకు అతడు గత మూడు రోజుల క్రితం మరణించాడని ఆమె తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన వారిపై కూడా తప్పుడు ఆరోపణలతో కరపత్రాలను ముద్రిస్తూ వారిని కూడా అవమానకరంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అధికారులు ఉన్నది ఉన్నట్టుగా నిర్ధారణ చేస్తే వారిపై కూడా ఆరోపణలు చేస్తూ ఇబ్బందుల గురి చేయడం చూస్తుంటే అతని ఆగడాలను అరికట్టే నాథుడే లేడా అంటూ ఆమె విలపిస్తూ తమకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ స్థలంలో తాము జీవనం చేసుకోవడానికి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకొని అతని కఠినంగా శిక్షించాలని ఆమె అధికారులను వేడుకున్నారు.

# మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "లీగల్ అవగాహన సదస్సు"



**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో లీగల్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. సమాజంలో న్యాయ అవగాహన పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి అఖిల ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించారు.జడ్జి మాట్లాడుతూ..ప్రతి పౌరుడికి,ముఖ్యంగా యువతకు,న్యాయసంబంధిత అంశాలపై స్పష్టమైన అవగాహన అవసరం. గృహహింస (డొమెస్టిక్ వైలెన్స్), బాలలపై లైంగిక వేధింపులపై పోక్సో చట్టం,పోష్ ఆక్ట్,181, చైల్డ్ లైన్ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం రావాలి. చట్టాన్ని తెలిసినవారే తమ హక్కుల్ని కాపాడుకోగలరు.అందుకే ఈ తరహా కార్యక్రమాలు ఎంతో అవసరం అని వివరించారు.అనంతరం జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ..నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు. వారు చట్టాలపై అవగాహనతో ఎదగాలి.మహిళలకు మాత్రమే కాకుండా పురుషులకు కూడా చట్ట పరిరక్షణ ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరూ న్యాయ సూత్రాలు, హక్కులు, బాధ్యతలు తెలుసుకోవడం కీలకం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత విభాగ సిబ్బంది అనూష, మమత,కృష?,సురేష్,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, కళాశాల అధ్యాపకులు ప్రవీణ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**భూపాలపల్లి సెప్టెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపధ్యంలో జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్న దృష్ట్యా ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.రహదారులు, కాజ్ వేపై నీరు నిలిచే అవకాశముంది కాబట్టి ప్రజలు అలాంటి రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. వాహనాలు, ప్రజలు వెళ్లకుండా అడ్డుగా ట్రాక్టర్ల తో భారీ కేండింగ్ చేయాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయ, రవాణా, విద్యుత్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలు, సూచనలు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షపాత పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ప్రజలకు, పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదని ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాలు తుచ తప్పక పాటించాలని అన్నారు. అత్యవసర సేవలకు ప్రజలు కంట్రోల్ రూము9030632608 నంబరుకు కాల్ చేయాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు వర్షంలో ఇళ్ల నుండి బయటకు రావద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# వికలాంగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

## బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, (పల్లె వెలుగు న్యూస్)** మేము అధికారంలోకి వచ్చిన 100 రోజులకే మీకు పింఛన్ 6000 పెంచుతామని చెప్పి నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ. వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పెంచుతామని మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ ఈరోజు నట్టేట ముంచి నడిరోడ్డు పైన వికలాంగులను ఇబ్బందులకు గురి చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం పెంచన్ 2000, వికలాంగులకు 4000 ఇస్తుంటే, రేవంత్ రెడ్డి అధికార దాహం కోసం, అబద్ధాల మాటలు చెప్పి మేము వస్తే 4000 రూపాయలకు 6000లను 100 రోజుల్లో పెంచుతామని గద్దెనెక్కి మోసం చేయడం దుర్మార్గమని అన్నారు

# ఫిజియోథెరపీ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

## నాగర్ కర్నూల్ లో ఘణంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

## -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.రవి కుమార్ నాయక్




**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 07 ( పల్లె వెలుగు) :** నాగర్‌కర్నూల్ పాత కలెక్టర్ భవనం ఆవరణలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా వైద్య శాఖ అధికారి రవికుమార్ నాయక్ పారామెడికల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి,అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.రవి కుమార్ నాయక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలికి ఫిజియోథెరపీ చికిత్స ఎంతో ఉపయోగకరం.ఇది శారీరక సమస్యల నివారణతో పాటు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.ప్రతి ఒక్కరూ ఫిజియోథెరపీపై అవగాహన పెంపొందించుకోవాలి అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఫిజియోథెరపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ సమన్వయంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో స్వచంద రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో డా.రోహిత్,రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి,జిల్లా యూత్ కోఆర్డినేటర్ కుమార్,నేత్రధికారి కొట్రబాలాజీ,నరసింహ,సురేష్ కుమార్, పారామెడికల్ కలశాల డైరెక్టర్ సైదులు,తెలంగాణ ఫిజియోథెరపీ జిల్లా అధ్యక్షుడు డి.ఎన్.సుమంత్,కార్యదర్శి చంద్రపాల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ డా. సృజన,జి.లలిత,యశ్వ0త్ సామాజిక ఉద్యమకారుడు రాజశేఖర శర్మతో పాటు ఇతర వైద్య సిబ్బంది,పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్

## కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆందోళన



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** నాగర్‌కర్నూల్ ఆసరా పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, బీదలు సోమవారం భారీగా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తరువాత కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఆందోళనకారుల నుండి వినతిపత్రం స్వీకరించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తామని హామీ ఇచ్చారు.

## యశోద హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోండి

### జర్నలిస్ట్ యూనియన్( ఐజేయు) రాష్ట్ర నాయకులు బచ్చు రామకృష్ణ



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** ఈనెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విజయ గార్డెన్ లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో టీ యు డబ్ల్యూ జే %ఐయబ% ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జర్నలిస్టు కుటుంబ సభ్యులు అందరూ సద్వినియోగపరుచుకోవాలని జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే %ఐయబ% రాష్ట్ర నాయకులు బచ్చు రామకృష? గారు తెలిపారు సోమవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు యశోద ఆస్పత్రి వైద్య నిపుణులు బీపీ, షుగర్, కార్డియాలజీ, కిడ్నీ, తో పాటు జనరల్ పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు ఈ అవకాశాన్ని యూనియన్ లకు అతీతంగా అందరూ సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు ఐజేయు జిల్లా అధ్యక్షులు విజయ గౌడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు సమావేశంలో మండల ఐజేయు అధ్యక్షులు మిరియాల రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగ దారి మల్లేష్,, డివిజన్ కోశాధికారి తంబాలు యాదవ్, మండల ఉపాధ్యక్షులు వెల్దండ రామకృష?, ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నూకం శ్రీనివాస్, మంగళ శెట్టి మల్లేష్, నరసింహ, ప్రసాద్, తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ బలి

### కల్వకుర్తి బీఆర్ఎస్ ఇంచార్జ్ జైపాల్ యాదవ్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జైపాల్ యాదవ్ అన్నారు.ములుగు పురపాలక సంఘంలో పారిశుద్ధ్యవిధులు నిర్వహిస్తూ 5 నెలలుగా జీతం అందక తీవ్ర మనస్తాపానికి లోనై,కుటుంబ భారం మోయలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%ాచీ% రెడ్డి) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన మహేష్ శ్రద్ధాంజలి కార్యక్రమంలో జైపాల్ యాదవ్,స్థానిక మాజీ జడ్పీటీసీ దశరత్ నాయక్ తో కలిసి మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక కాలయాపన చేస్తున్నారని అన్నారు.మాజీ సర్పంచుల యొక్క,కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయక ఎంతో మంది ఆత్మహత్య చేసుకుంటుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు.గ్రామపంచాయతీ, పురపాలికలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది జీతాలు సరైన సమయంలో విడుదల చేయక వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు.ములుగు పురపాలికలో సిబ్బంది మహేష్ కు ప్రభుత్వం నుండి ఐదు నెలలుగా జీతం అందక ,కుటుంబ పోషణ భారమై,తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని తెలిపారు.మృతుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మంజులా చంద్రమౌళి,జాతీయ బీసీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష?, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,బీసీ మండల అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్,పంత్యా నాయక్,మంగలపల్లి నర్సింహా,రామచంద్రయ్య,కృష?య్య,గూద రాములు, చెగూరి రాములు,మూడ రవి,వెంకటేష్,అంజి,కృష?,సురేష్,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష బంజారా నాయకులు కుట్రలు మానుకోవాలని హితవు

### - గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 (పల్లె వెలుగు )** గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రాజు ఆధ్వర్యంలో బంజారా సోదరుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు రసపుత్ సీతారాంనాయక్ విచ్చేసి కావాలని కొందరు ప్రతిపక్ష బంజారా నాయకులు వారి స్వార్ధ రాజకీయాల కోసం బంజారా కులాన్ని వాడుకోవాలని చూస్తున్నారని, సీతక్క అన్ని కులాలను సమంగా చూసే మహోన్నత నాయకురాలు అని, 1976 లో లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చిందే కాంగ్రెస్ పార్టీ అని, మనకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించి, ప్రజా ప్రతినిధులను చేసి అభివృద్ధిలోకి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.ఈ సందర్భముగా సీతారాంనాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లాలో చాలా బలంగా ఉండడంతో ఓర్చుకోలేని కొందరు ప్రతిపక్ష పార్టీ నేతలు కావాలని సీతక్క ని బద్నాం చేయాలని కులం కుంపట్లు పెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. సీతక్క మహోన్నత నాయకురాలు అని, ముఖ్యంగా మానవతా దృక్పథంతో ముందుకు సాగే మహా నాయకురాలు అని, అలాంటి నాయకురాలిని కావాలని కొందరు స్వార్ధ రాజకీయాల కోసం అసత్య ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని మానసికంగా దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎస్టీ ఎమ్మెల్యేలు అందరూ వారి నియోజకవర్గాల్లోని కళాశాల అభివృద్ధి కోసం, కొత్త కళాశాలల కోసం, అదనపు ఇందిరమ్మ ఇండ్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేస్తే, కలవాలని బి.ఆర్.ఎస్.పార్టీ నేతలు వక్రీకరించి ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించాలని వినతిపత్రాన్ని అందజేశారు అని అసత్య ప్రచారాలు చేయడం దారుణం అని అన్నారు. ఇకనైనా కొందరు స్వార్ధ రాజకీయాలు చేసే నాయకుల మాటలను నమ్మవద్దని, కావాలని అన్నదమ్ముల్లా కలిసి ఉన్న కోయ, లంబాడీల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వారిని నమ్మవద్దని అన్నారు. 2016 వ సంవత్సరంలో కేసీఆర్ గారి ఆధ్వర్యంలో వారి ఎస్టీలకు 12% రిజర్వేషన్ ఎత్తివేయడానికి కోయ లంబాడాల మధ్య చిచ్చు పెట్టి కోర్టును ఆశ్రయించిన పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ అని, అంతేకాని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ లంబాడాలకు అండగా నిలబడింది అని, కొందరు ప్రతిపక్ష నాయకులు చేసే కుట్రలో మన బంజారా సోదరులు ఇరుక్కోవద్దని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసిన, కుతంత్రాలు చేసిన, అసత్య ఆరోపణలు చేసిన బి.ఆర్.ఎస్.పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అందరినీ సమంగా చూసే నాయకురాలు సీతక్క గారని, మనమందరం ఐకమత్యంతో ముందుకు వెళ్లి మన సమస్యలను పరిష్కరించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మూడ్ ప్రతాప్ సింగ్, భూక్య సారయ్య, పాడియ రాజు, భూక్యా వెంకటస్వామి, లావుడియా జోగా నాయక్, అజ్మీరా సమ్మయ్య, ఆలోత్ కిషన్, భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 ( నంది పత్రిక )** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను నియమించేదెప్పుడు.. ప్రజల కష్టాలు తీరేదెప్పుడు




**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** మాడ్గుల : మాడ్గుల ఎంపీడీవో గా విధులు నిర్వహించిన పద్మావతి గత ఆరు నెలల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పదోన్నతి పొంది వెళ్ళిపోయింది. అప్పటి నుంచి ఇప్పటివరకు రెగ్యులర్ ఎంపీడీవోను నియమించలేదు. మండల పరిషత్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం మండలంలోని 34 గ్రామపంచాయతీ నుండి ప్రజలు వస్తున్నా పనులు జరగడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇన్చార్జి ఎంపీడీవోగా ఎంపీఓ వేజన్నను నియమించినా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పట్ల రోజు ఎంపీఓ ఫీల్డ్ విజిట్ చేసి సమస్యలు పరిష్కరించడంతో పాటు ఎంపీడీవో విధులు నిర్వహించడం ఆయనకు భారంగా మారిందని మండల ప్రజలు చెబుతున్నారు. తన విధులు నిర్వహిస్తూనే కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలంటే కష్టంగా మారిందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాడ్గుల మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ అరెస్టులతో మాలల ఉద్యమాలను ఆపలేరు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం చేసింది. జీవో 99 రద్దు చేయాలి రోస్టర్ విధానంలో 22 నుంచి 16కు తగ్గించాలని ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపడితే మాలలను ముందస్తు అరెస్టులు చేయడం సరైనది కాదు అని వెల్దండ మాల మహానాడు నాయకులు అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు మాలలు కు జరిగిన అన్యాయాన్ని విప్పి చెప్పడానికి మేము చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవడం తెలంగాణ ప్రభుత్వం సరైన నిర?యం కాదని రాబోయే కాలంలో ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాల మహానాడు నాయకులు మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి ఆనంద్ కుమార్, సిరసనగండ్ల శ్రీనివాస్, జంగిలి రవికుమార్, గోరటి రాజు, జంగిలి కొండల్, పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని వినతి.

### బి జె పి మాజీ మండల అధ్యక్షులు జూలూరు బాలస్వామి




**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి బిటి రోడ్డు మరమాతు పనులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ గ్రామ బిజెపి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. 2001 సంవత్సరంలో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి 2016 సంవత్సరంలో రెన్యువల్ చేశారని , రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి లో పేర్కొన్నారు. 2022 రోడ్డు మరమ్మతు పనులకు ప్రొజీడింగ్ మంజూరు చేసి శంకుస్థాపనలు చేసి నేటికీ పని పూర్తి కాలేదన్నారు.ఇప్పటికైనా పని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి జై పి మాజీ మండల అధ్యక్షులు జూలూరు బాలస్వామి , భూత్ అధ్యక్షులు బలరాం , జంగయ్య, భూతుకూరి పరమేష్ , మండల వైస్ చైర్మన్ రాజు , గ్రామ నాయకులు దశరథం యాదవ్, భోజరాజు బాలస్వామి, కృష?, మండల సీనియర్ నాయకులు జంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## పవర్ గ్రిడ్ హైటెన్షన్ లైన్ పనులు ఆపాలనిధర్నా



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిసర గ్రామాల రైతుల పొలాలగుండా 765 పవర్ గ్రిడ్ హైటెన్షన్ లైన్ ను ఎలాంటి సమాచారం లేకుండా పన్నెండు వందల మంది రైతులకు నష్టం కలిగించే విధంగా తీసుకెళ్తున్న పవర్ గ్రిడ్ లైన్ పనులు ఆపాలని బాధిత రైతులు కడ్తాల్ లో ధర్నా నిర్వహిస్తున్నారు. వారికి సంఘీభావంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్రజాస్వామికంగా రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిరుపేద సన్న, చిన్నకారు రైతుల పొలాలగుండా 765 పవర్ గ్రిడ్ లైన్ తీసుకెళ్లడం అన్యాయమని, బజారునపడే దుస్థితి వస్తుందని, గత కొన్ని నెలలుగా ఈవిషయం ముఖ్యమంత్రికి తప్ప మిగతా అధికారపార్టీ నాయకులకు, అధికారులకు నివేదించినప్పటికీ స్పందనలేదని, అధికారులు పట్టించుకోని ఈ సమస్యను వెంటనే తీర్చాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ సులోచన సాయిలు గ్రామ బీ ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రామకృష? రాఘవేందర్ నరసింహ. వెంకటేష్ అంజి మనీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రైతులకు యూరియా అందించడంలో లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం

### యూరియా ను అంచనా వేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలం... క్యూలైన్లో పడిగాపులు కాస్తున్నా యూరియా దక్కని పరిస్థితి సమస్యను పరిష్కరించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 08( పల్లె వెలుగు) :** ముందస్తు గా రాష్ట్రానికి కావలసిన యూరియా ను అంచనా వేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక లేక విఫలమైనట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ విమర్శించారు యూరియా రాష్ట్రానికి తెప్పించి రైతులకు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు.వీటి కారణంగా రైతాంగం పై తీవ్ర ప్రభావం పడి క్యూలైన్లో పడిగాపులు కాస్తున్న యూరియా దక్కని పరిస్థితితక్షణమే సమస్యను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడం కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం యూరియా పూర్తిస్థాయిలో సరఫరా చేయకుండా కుట్ర పన్నుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన షాద్నగర్ పట్టణంలోని పిఎసిఎస్ సొసైటీ దగ్గర యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు మరియు రైతులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులకు కావలసిన యూరియా సరఫరాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కావలసిన యూరియా.. ఖరీఫ్ సీజన్లో లో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ఖరీఫ్ కోసం లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ,ఇప్పటి కేటాయింపే తక్కువగా ఉన్న పరిస్థితి నెలకొందని రైతులను బ్లాక్ మార్కెట్కు నెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రేటు ?266 ఉన్న యూరియా బస్తా,బ్లాక్ మార్కెట్లో ?300-340కి అమ్మబడుతోందని, ఇది రైతులపై మరింత భారంగా మారిందని అన్నారు. రాష్ట్రానికి రావలసిన యూరియా కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో తగిన వర్షాలు లేకపోవడంతో రైతులు ఆరుతడి పంటలకు బదులుగా మొక్కజొన్న, జొన్న.పత్తి లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసారని, అలాంటి పంటలకు యూరియా అత్యంత కీలకమని గుర్తుచేశారు.. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే రాష్ట్ర రైతులు ఐక్యంగా ఉ ద్యమించాల్సిందేనని పిలుపునిచ్చారు...



## కెంకెర లో వైభవంగా వడ్డే వినాయక నిమజ్జన వేడుకలు

మండల పరిధిలోని కెంకెర గ్రామంలో వడ్డే వినాయక సేవా సంఘం యూత్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక నిమజ్జన వేడుకలు వైభవంగా నిర్వహించారు. వినాయకున్ని అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల పూలతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరణ చేసిన ట్రాక్టర్లో వినాయకుని ప్రతిష్టాపన చేసి ప్రధాన వీధుల గుండా డీజే డప్పు వాయిద్యాలతో మహిళలు మరియు వడ్డే వినాయక సంఘం యువకులు పెద్ద ఎత్తున వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఊరేగింపు నిర్వహించారు.

# “వాట్సాప్ చాట్ బోట్ ” ద్వారా విద్యుత్ వినియోగదారుల సంబంధిత ఫిర్యాదులు, సేవలు పొందే అవకాశం

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 ( పల్లె వెలుగు** విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం తెలంగాణ నార్తర్న్ పవర? డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టీజీఎన్ పీడీసీఎల్) ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను వినియోగంలోకి తెచ్చి “వాట్సాప్ చాట్ బోట్ ” ద్వారా కూడా వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవలు పొందే సదుపాయాన్ని కల్పించినట్లు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు తెలిపారు.వినియోగదారు తమ మొబైల్ వాట్సాప్‌లో 7901628348 నంబర్‌కు “హాయ్” అని పంపగానే, “వెల్కమ్ టూ టీజీఎన్ పీడీసీఎల్ కాల్ సెంటర్ ” అని సందేశం అందుతుంది. వెంటనే రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ వంటి ఆప్షన్లు వస్తాయి.

**కంప్లైంట్ నమోదు చేసే విధానం:** వినియోగదారు యూనిక్యూ సర్వీస్ నెంబర్ ఎంటర్ చేస్తే, వెంటనే ఆ విద్యుత్ సర్వీస్ వివరాలు ప్రదర్శించబడతాయి. వివరాలను ఓకే చేసిన తరువాత, కంప్లైంట్‌కు సంబంధించిన విభాగాల మెనూ కనిపిస్తుంది. వినియోగదారు తాను ఎదుర్కొంటున్న సమస్యను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు లేదా నేరుగా ఏజెంట్‌తో చాట్ చేయవచ్చు. కంప్లైంట్ నమోదు అయిన వెంటనే ప్రత్యేక కంప్లైంట్ ఐడి స ృష్టించబడుతుంది. ఆ వివరాలు వినియోగదారునికి ఎస్ ఎం ఎస్ రూపంలో అందుతాయి.

**ఫాలో అప్ సదుపాయం:** ఫిర్యాదు సంబంధిత అధికారికి పంపబడుతుంది. వినియోగదారు ఎప్పుడైనా కంప్లైంట్ ఐడి ద్వారా తన సమస్య పురోగతిని ట్రాక్ చేసుకోవచ్చు. సమస్య పరిష్కారం అయిన తరువాత వినియోగదారునికిఐ.వి.ఆర్.ఎస్ కాల్ వస్తుంది.సమస్యపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వమని అడుగుతారు. వినియోగదారు సంత ృప్తి చెందనట్లయితే, అదే కంప్లైంట్‌ను మళ్లీ రీఓపెన్ చేసుకునే అవకాశం ఉంది.

**అదనపు సదుపాయాలు:** టీజీ ఎన్ పి డి సి ఎల్ అధికారిక వెబ్‌సైట్ .టీజీ ఎన్ పి డి సి ఎల్.కమ్ లో కూడా “వాట్సాప్ ఐకాన్ ” అందుబాటులో ఉంది. వినియోగదారులు ఆ ఐకాన్‌పై క్లిక్ చేసి నేరుగా చాట్ చేయవచ్చు. అదనంగా, టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని ఆయన తెలిపారు.

**ప్రయోజనాలు:** సాంకేతికతను సద్వినియోగం చేసుకుని వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, సమయాన్ని ఆదా చేయడం, పారదర్శకతను కాపాడటం ఈ చాట్ బాట్ ప్రత్యేకత అని ఆయన ఎస్ఈ అన్నారు. ఈ కొత్త సదుపాయం ద్వారా వినియోగదారులకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందే అవకాశం ఉందని డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# బీసీ హాస్టల్ వార్డెన్ బి. శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి

## బీసీ విద్యార్థి సంఘాల డిమాండ్



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో 8 సెప్టెంబర్ పల్లె వెలుగు** సోమవారం బీసీ విద్యార్థి సంఘం నాయకులు గ్రీవెన్స్ లో భాగంగా జిల్లా పానాధాధికారిని కలిసి తమ సమస్యలను విన్నవించారు అందులో భాగంగా లక్షట్ పేట లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బీసీ హాస్టల్ వార్డెన్ అయిన శ్రీనివాస్ తన విధులను సక్రమంగా నిర్వహించడం లేదని సమయపాలన అసలే పాటించడం లేదని అలాగే విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాల్సింది పోయి హాస్టల్ కు త్రాగి వెళ్లడం అలాగే విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించడం హాస్టల్ లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లుగా సమాచారం అంతేకాకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థులకు స్థానికంగా అందుబాటులో ఉండకుండా వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా వారిని పట్టించుకోకుండా గాలికి వదిలేయడం వలన తేదీ : 06.09.2025 వ రోజున కొంతమంది బయట వ్యక్తులు హాస్టల్ లా చొరబడి విద్యార్థుల పై దాడి చేసినట్లుగా సమాచారం ఆ వార్డెన్ మంచిర్యాలలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి అయినా తన తీరు మారడం లేదు విద్యార్థులను పట్టించుకోకుండా ఉంటే విద్యార్థులకు ఏదైనా జరగరాని జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారు అంతేకాకుండా అతని డిగ్రీ . బీఈడీ ధ్రువీకరణ పత్రాల పై కూడా విచారణ జరపాలి తను వార్డెన్ పోస్ట్ కు అర్హుడు కాదని కావున విద్యార్థుల బంగారు భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని ఇలాంటివి పునరావ ృతం కాకుండా పై విషయాల పై పారదర్శకంగా విచారణ జరిపి అతని పై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు

# మా హక్కుల కోసం పోరాడుతే ముందస్తు అరెస్టులు చేయించ డం దుర్మార్గమైన చర్య

## జాతీయ మాల మహా నాడు పొలిట్ బ్యూ రో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య




**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08( పల్లె వెలుగు** ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్ట డికి జాతీయ మాల మహా నాడు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్ట డికి బయలుదేరిన జాతీయ మాల మహా నాడు నాయకులను మంగపేట పోలీసులు ఉదయమే ఇంటికి వెళ్లి ముందస్తు అరె స్టులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం అత్యంత దారుణ మని చిట్టి మల్ల స మ్మయ్య ఆవే దన వ్యక్తం చేశారు.ఇ ప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభు త్వం కళ్లు తెరిచి జీవో నంబర్ 99 సవ రించి రోస్టర్ పాయిం ట్ 22 నుండి 16 ప్యాంటు తగ్గించాలి మాల విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మా లలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి అడ్డుకు న్నా కూడా రాబోయే రోజుల్లో ఈ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్తారని చిట్టి మల్ల సమ్మయ్య హెచ్చ రించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో అనేకమంది మాల సోదరులను ఈ కాం గ్రెస్ ప్రభుత్వం నిర్బం ధించి ఆపినంత మా త్రాన ఈ ఉద్యమం ఆగదని మళ్లీ జాతీ య మాల మహా నాడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఉద్య మించి ఈ ప్రభుత్వా నికి తగిన బుద్ధి చె ప్తామని అన్నారు. ముందస్తు అరెస్టు అయినా వారి లో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్,జిల్లా అధ్య క్షులు కర్రీ శ్యాంబా బు,మండల అధ్య క్షులు మంచాల నా గేంద్ర కుమార్,జిల్లా నాయకులు కర్రీ శ్రీను,బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరాజు, తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం.

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 పల్లె వెలుగు** పారిశుద్ధ కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనేనని దీనికి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు ఈ మేరకు సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల నుండి వేతనం అందించడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.మైదం మహేష్ ఆత్మహత్య కు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణం పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను స ృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారీ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యం కప్పు పుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు.మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టమని, కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి కుటుంబానికి అందిస్తామని బడే నాగజ్యోతి తెలియజేశారు. మైదా మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా ప్రభుత్వంపై పోరాట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయ్ రామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, కోగిల మహేష్, వేల్పుల సత్యం, ఆకుతోట చంద్రమౌళి, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, గడ్డమీది భాస్కర్, యూనిస్, మాదం సాగర్, వాంకుడోత్ రాందాస్, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, సోహెల్, కోడపాక మహేందర్, జట్టి పున్నం, దేవర రాజు, ఇరుప విజయ, మర్రి అంకుష్, ఎండి ఖాసీం, ఆరెపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి.

## ఇందిరమ్మ గద్దె ఏమైంది?

## బోట్లకుంట మత్తడి ఎక్కడ?

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 8, పల్లె వెలుగు** లక్షట్ పేట్ మండల కేంద్రంలో నీ మున్సిపాలిటీ పరిధి, బోట్లకుంట చెరువు ప్రాంతంలోని ఇందిరమ్మ గద్దే ను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారంటూ ఈరోజు మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందఠరేగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..... లక్షట్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బోట్లకుంట చెరువు, ఆ చెరువుకు గొలుసు కట్టు ద్వారా గంపల పల్లి చెరువు నుండి సాగునీరు ప్రవహించేదనీ ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బోట్లకుంట మత్తడిని ధ్వంసం చేసి చెరువు పరిధిలోని ఇందిరమ్మ గద్దెను సాగునీటి కాలువను కబ్జా చేసి అమ్మకాలు సాగిస్తున్నారనీ, వీటిపై వెంటనే విచారణ జరిపించి కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బోట్లకుంట చెరువును కాపాడాలని తెలిపారు. లేనిపక్షంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాత ఆలుబాక నుండి సీతారాంపురం వరకు మంజూరు అయిన రోడ్డు నిర్మాణం చేపట్టాలి.






## పూసువాగు పై వంతెన నిర్మాణం చేపట్టాలి. టి,ఏ,జి,ఎస్ వినతి.

**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 8(పల్లె వెలుగు** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సీతాపురం గ్రామంలో రోడ్లు నిర్మాణం రియు పూసు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టి,ఏ,జి,ఎస్ జిల్లా కమిటీ సోమవారం ఎటురు నాగారంలో ఐటీడీఏ పీవోను కలిసి వినతి పత్రం అందజేశారు.
మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న సీతారాంపురం గిరిజన గ్రామానికి రోడ్లు నిర్మాణం చేపట్టాలని, దారి మధ్యలో ఉన్న పూశువాగుపై వంతెన నిర్మించాలని ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఐ టి డి ఎ పి. ఓ చిత్రామిశ్రా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందఠరేగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టి,ఏ,జి, ఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను మాట్లాడుతూ, గతంలో సీతారాంపురం నుంచి ఆలుబాక వరకు రోడ్డుతో పాటు, పూసు వాగు కల్వర్టు నిర్మాణం కొరకు, రూ 3,59,000, మంజూరైనప్పటికీ ప్రారంభించలేదని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన గాని పేద గిరిజన ప్రజలకు రోడ్ల నిర్మాణం వేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాకాలం వస్తే సీతారాంపురంలో ఉన్న గిరిజన ప్రజలు, వాగులు ఉండటం వలన జ్వరం వచ్చిన గాని, గరిణీ స్త్రీలు ఉన్నాగాని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సీతారాంపురం గ్రామం లోని,మంచి నీటి బావిలో బురద నీరు ఉండటం వలన అవే నీరు తాగి మలేరియా, డెంగు,లాంటి జ్వరాలు వచ్చే అవకాశాలు కూడా కనబడుతున్నాయని, కలుషిత నీటి నుండి కాపాడాలని కోరారు. గ్రామంలో కనీసం అధికారులు కూడా రాలేని పరిస్థితి కనపడుతుం దని,గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ఈ సందఠరేగా వారు ఐ టి డిఎ పిఓకు సమస్యలను విన్నవించారు. సిపియం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యం లో సోమవారం సీతారాంపురం గ్రామాన్ని సందర్శించారు.ఈ సందఠరేగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం .వాసు మాట్లాడుతూ, గ్రామానికి త్రాగునీరు లేక బురద నీళ్ళు త్రాగడం వలన విషజ్వరాలు వస్తున్నాయని అన్నారు., అంతేకాకుండా తరుచూ మలేరియా,టైపాడ్, జ్వరాలు రావడం వలన మెడికల్ క్యాంపు నిర్వహించాలని, సమస్యను పరిష్కరిం చకపోతే గ్రామ ప్రజలను సమీకరించి,సిపి.ఎం. పార్టీ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు .ఈ పర్యటనలో సిపిఎం మండల నాయకులుకుమ్మరి.శ్రీను,ఇర్ప.శ్రీను, క ృష?, రంగయ్య,మల్లయ్య,నాగేష్,శంకర్,పాల్గోన్నారు.

## టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ప్రధానం


**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 పల్లె వెలుగు** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టీచర్స్ డే సంభఠరేగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా వావిలాల ముపీన్ కుమార్ కార్మికశాఖ మంత్రి వివేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ అందుకోవడం జరిగింది అని గౌరవ ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియచేశారు. గత 15 సంవత్సరాలుగా ఏటూరునాగారం ఐటిఐ లో ముపీన్ కుమార్ అందించిన సేవలకు గాను ఈ అవార్డ్ అందుకోవడం అభినదించ దగిన విషయం అని ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థులు శుభాకాంక్షలు తెలియచేశారు.



## చెన్నూరు మండలం సుందరసాల గ్రామంలో విషాదం.

### గోదావరి నదిలో పడవ బోల్తా ఒకరు గళ్లంతు.





**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 8, పల్లె వెలుగు** మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరోంచ తాలూకా కి చెందిన ఇద్దరు బెస్త కులస్తులు చెన్నూర్ మండలం పొక్కురు గ్రామం లో చొంక సంపత్ అనే వ్యక్తి వద్ద చిన్న నాటు పడవను కొనుగోలు చేసి దాన్ని గోదావరి నది గుండా మహారాష్ట్ర వైపు కు నడుపుకుంటూ వెళు ్తుండగా అన్నారం బ్రిడ్జి దగ్గరికి రాగానే గేట్లు దాటుతున్న క్రమంలో నది ప్రవాహం తాకిడికి బోటు తలకిందులై గడ్డం వెంకటేష్ అనే వ్యక్తి నీటిలో మునిగి గల్లంతయినట్లుగా పోలీసులు పేర్కొన్నారు..మరొక వ్యక్తి కిష్టస్వామి ఈత కొట్టుకుంటూ ఒడ్డుకు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నాడు. నీటిలో మునిగిన గడ్డం వెంకటేష్ కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మహానంది పుణ్యక్షేత్రంలో సంప్రోక్షణ పూజలు

**మహానంది,సెప్టెంబర్ 8 పల్లె వెలుగు –** మహానంది పుణ్యక్షేత్రంలో సంప్రోక్షణ పూజలు నిర్వహించారు.సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆదివారం ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే.సోమవారం తెల్లవారుజామున వేద పండితులు,అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి, సంప్రోక్షణ పూజలు నిర్వహించారు.ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం,సంప్రోక్షణ చేసి ప్రాతకాల కైంకర్యాలు నిర్వహించి భక్తులకు దర్శన సౌకర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com